# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 02, సంచిక : 37, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 26 - ఏప్రిల్ - 2025




## ప్రముఖ సామాజిక కార్యకర్త మేధా పాట్కర్ అరెస్ట్

పరువు నష్టం కేసులో మేధా పాట్కర్ అరెస్ట్

ఢిల్లీ పోలీసుల అదుపులో సామాజిక కార్యకర్త

కోర్టులో హాజరుపర్చనున్న పోలీసులు

న్యూఢిల్లీ : ప్రముఖ సామాజిక కార్యకర్త, 'నర్మదా బచావో ఆందోళన్' ఉద్యమ నాయకురాలు మేధా పాట్కర్‌ను ఢిల్లీ పోలీసులు ఈరోజు అరెస్టు చేశారు. దాదాపు 24 ఏళ్ల క్రితం, 2000 సంవత్సరంలో నమోదైన పరువు నష్టం కేసుకు సంబంధించి ఈ అరెస్టు జరిగింది. ప్రస్తుత ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా దాఖలు చేసిన ఈ కేసులో న్యాయస్థానం ఇటీవల మేధా పాట్కర్‌పై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

## పాక్ చెరలో భారత జవాన్.. ఆందోళనలో కుటుంబం

2లో



పొరపాటున పాక్ సరిహద్దు దాటిన బీఎస్ఎఫ్ జవాన్

పాక్ రేంజర్ల అదుపులో భారత జవాను పూర్ణం సాహూ

జవాన్ విడుదల కోసం ఇరు దేశాల మధ్య చర్చలు

కుమారుడిని రక్షించాలంటూ కేంద్రానికి కుటుంబం విజ్ఞప్తి

జవాన్ క్షేమంపై కుటుంబ సభ్యుల తీవ్ర ఆందోళన

న్యూఢిల్లీ : పొరపాటున సరిహద్దు దాటి పాకిస్థాన్ రేంజర్లకు చిక్కిన భారత సరిహద్దు భద్రతా దళ (బీఎస్ఎఫ్) జవాన్ పూర్ణం సాహూ కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉంది. తమ కుమారుడిని సురక్షితంగా



2

## కోనసీమ జిల్లాలో... సీబీఐ అధికారులం అంటూ రూ.30 లక్షలకు టోకరా

కోనసీమ జిల్లా కొత్తపేటలో భారీ సైబర్ మోసం

విశ్రాంత ఉద్యోగినిని లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు

సీబీఐ అధికారులమని ఫోన్, వీడియో కాల్‌తో బెదిరింపు

కుమారులను చంపుతామని భయపెట్టి రూ.30 లక్షల వసూలు

బాధితురాలి ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు

# పిఠాపురంలో 9 నెలల్లో రూ. 100 కోట్ల అభివృద్ధి..

## ఇక పవన్ అడ్డాగా పిఠాపురం..?

- పిఠాపురంలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం పవన్
- సొంత నియోజకవర్గంపై పవన్ కళ్యాణ్ దృష్టి
- 30 పడకల ఆసుపత్రిని మరింత అప్ గ్రేడ్
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో పిఠాపురంను మరింత అభివృద్ధి చేస్తామన్న పవన్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా, పిఠాపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల స్థాయికి పెంచుతూ చేపట్టిన నిర్మాణ పనులకు ఆయన నేడు శంకుస్థాపన చేశారు.

## ఎన్టీఆర్ తలసేమియా కేర్ సెంటర్‌ను ప్రారంభించిన నారా భువనేశ్వరి..



2లో

అమరావతి : తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. మెనెజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, సంగీత దర్శకుడు తమన్ ఈ కేర్ సెంటర్‌ను ఓపెన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈఓ రాజేంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన నారా భువనేశ్వరి.. ఫిబ్రవరిలో జరిగిన మ్యూజికల్ నైట్‌లో



## నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్‌కు నోటీసుల జారీ వాయిదా.

లోపాలు సరిచేసి, మరిన్ని పత్రాలు ఇవ్వాలని ఈడీకి ఢిల్లీ కోర్టు ఆదేశం

కేసు తదుపరి విచారణ మే 2కు వాయిదా

న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసుకు సంబంధించి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు

## మావోయిస్టులపై ఉక్కుపాదం: మూడు రాష్ట్రాల సరిహద్దులో భీకర ఆపరేషన్


ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో మావోయిస్టులపై అతిపెద్ద ఆపరేషన్

'మావో బెటాలియన్ నెం.1' లక్ష్యంగా సుమారు 10,000 మంది బలగాలతో దిగ్బంధం

హిడ్మా సహా కీలక కమాండర్లు చిక్కుకున్నట్లు నిఘా వర్గాల సమాచారం

ఇప్పటికే ముగ్గురు మహిళా మావోలు మృతి‌ నిలిచిన ఆహార, నీటి సరఫరా

గత రెండేళ్లలో 300 మందికి పైగా మావోల హతం



హైదరాబాద్ : ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లోని దట్టమైన అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు వ్యతిరేకంగా భద్రతా బలగాలు అతిపెద్ద ఆపరేషన్ చేపట్టాయి. కర్రెగుట్ట, నాడ్‌పల్లి, పూజారి కాంకేర్ అటవీ ప్రాంతాల్లోని

## అన్నపై.. తమ్ముడు రూ.100 కోట్లకు పరువు నష్టం దావా

కేశినేని నానికి లీగల్ నోటీసులు పంపించిన. తమ్ముడు చిన్ని

లక్ష కోట్లకు పరువు నష్టం దావా వేసి నా పోరాటం ఆగదు

2లో



తమ్ముడు చిన్నికి అన్న నాని సవాల్

అమరావతి : : 'నువ్వు 100 కోట్లకు కాదు లక్ష కోట్లకు పరువు నష్టం దావా వేసినా ప్రజల సంపద దోచుకునే వారి పై నా పోరాటం ఆగదు'..

## పోరాడి ఓడిన - హైదరాబాద్ - బీజేపీ.. ఆ పార్టీ నేతలూ.. ఓటేయలేదు!



2

హైదరాబాద్ : హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో బీజేపీ పోరాడి ఓడింది. అదే సమయంలో చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేసి.. ముందు నుంచి చాలా భరోసాతో ఉన్న ఎంఐఎం.. సునాయాసంగా విజయం దక్కించుకుంది. అయితే.. బీజేపీకి అనుకూలంగా మొత్తం 28 ఓట్లు పడాల్సి ఉండగా.. కేవలం 25 మాత్రమే పడ్డాయి. అయితే.. వీరిలోనూ.. ముగ్గురు సొంత పార్టీ నాయకుడికి ఓటేయలేదని తెలుస్తోంది.గత బుధవారం జరిగిన

## దేశప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకే ఈ దాడి.. ఐక్యమత్యంతో ఉగ్రవాదానికి ఎదుర్కొంటాంః రాహుల్



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : జమ్ముకశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో గాయపడ్డ వాళ్లను కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ పరామర్శించారు. ఉగ్రదాడిలో గాయపడ్డ వాళ్లను ఆస్పత్రిలో ఓదార్చారు. ఈ ఉగ్రదాడికి వ్యతిరేకంగా దేశమంతా ఏకమయ్యిందన్నారు రాహుల్. అనంతరం జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా ,


## రెవెన్యూ మంత్రి పేరిట వసూళ్లు.. ఇద్దరు అరెస్టు.. మంత్రి పొంగులేటి హెచ్చరిక



హైదరాబాద్ : ఈజీమనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరి కొందరేమో పొలిటికల్ లీడర్స్ ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటికైనా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు

## దంచికొడుతున్న ఎండలు.. తెలంగాణలోని ఆ జిల్లాలకు తీవ్ర హెచ్చరికలు జారీ

2లో



హైదరాబాద్ : ఎండలు దంచి కొడు తున్నాయి. వడ గాల్పులు, ఉక్కపోతకు రాష్ట్రంలోని ప్రజలు అల్లాడుతున్నారు. ఎండల బీభత్సానికి ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది.దక్షిణ తెలంగాణతో పోల్చుకుంటే ఉత్తర తెలంగాణలో ఎండలు తీవ్రంగా ఉన్నాయి.

# పాకిస్తానీ పౌరులందరినీ త్వరగా పాకిస్తాన్‌కు పంపండి

## పహల్గాం ఉగ్రదాడి.. రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అమిత్ షా కీలక ఆదేశాలు

- పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్రం కీలక నిర్ణయం దిశగా అడుగులు
- పాకిస్తాన్‌కు సంబంధించిన వీసాల రద్దుకు కేంద్ర హోంశాఖ యోచన
- రాష్ట్రాల్లోని పాక్ జాతీయులను గుర్తించాలని సీఎంలకు అమిత్ షా ఆదేశం
- వారిని తక్షణం పాకిస్థాన్‌కు తిప్పి పంపాలని సూచన

2లో



న్యూఢిల్లీ : పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారత ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది. దాడి జరిగిన మరుసటి రోజే, నరేంద్ర మోదీ ప్రభుత్వం పాకిస్తానీ వీసాలు నిలిపివేయడం వంటి అనేక కఠినమైన నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో, భారతదేశానికి వచ్చిన పాకిస్తానీ ప్రజలు ఏప్రిల్ 27 లోగా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. హోం మంత్రిత్వ శాఖ ఇప్పుడు మరో పెద్ద నిర్ణయం తీసుకుంది.

## భారత్ × పాకిస్థాన్.... ఎవరి బలం ఎంత?

పహల్గామ్ దాడితో భారత్, పాక్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి

గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదికలో ఆసక్తికర అంశాలు

ఆయుధ సంపత్తిలో పాక్ పై భారత్ దే పైచేయి

2లో



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక సామర్థ్యంపై అందరి దృష్టి నిలిచింది. 26 మంది అమాయకులను పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులను, వారి మూలాలను నిర్మూలించేందుకు భారత్ సైనిక చర్యకు దిగే అవకాశాలు కూడా ఉన్నాయి అనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో...

## ప్రముఖ సామాజిక కార్యకర్త మేధా పాట్కర్ అరెస్ట్

మొదటి పేజి తరువాయి

ఈ వారెంట్ నేపథ్యంలోనే ఢిల్లీ పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. మేధా పాట్కర్, వీకే సక్సేనాల మధ్య రెండు దశాబ్దాలకు పైగా న్యాయపరమైన వివాదాలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే, 2000 సంవత్సరంలో సక్సేనా అహ్మదాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న 'నేషనల్ కౌన్సిల్ ఫర్ సివిల్ లిబర్టీస్' అనే స్వచ్ఛంద సంస్థకు అధిపతిగా వ్యవహరించేవారు. ఆ సమయంలో నర్మదా బచావో ఆందోళన్‌కు వ్యతిరేకంగా ప్రకటనలు ప్రచురించారని ఆరోపిస్తూ సక్సేనాపై మేధా పాట్కర్ తొలుత ఓ కేసు దాఖలు చేశారు. దీనికి ప్రతిగా సక్సేనా కూడా మేధా పాట్కర్‌పై రెండు పరువు నష్టం కేసులు దాఖలు చేశారు. ఒక టీవీ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన ప్రతిష్టకు భంగం కలిగించేలా మేధా పాట్కర్ వ్యాఖ్యలు చేశారని, అలాగే పరువు నష్టం కలిగించేలా పత్రికా ప్రకటన విడుదల చేశారని ఆరోపిస్తూ సక్సేనా ఈ కేసులను దాఖలు చేశారు. ఈ కేసుల్లో ఒకదానికి సంబంధించి తాజాగా న్యాయస్థానం నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

## పాక్ చెరలో భారత జవాన్.. ఆందోళనలో కుటుంబం

మొదటి పేజి తరువాయి

స్వదేశానికి తీసుకురావాలని వారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. జవాన్ విడుదల కోసం ఇరు దేశాల మధ్య చర్చలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్‌లో బీఎస్ఎఫ్ 182వ బెటాలియన్‌లో పూర్ణం సాహూ విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం నాడు సరిహద్దు వెంబడి రైతుల భద్రత కోసం గస్తీ కాస్తుండగా అతడికి స్వల్ప అస్వస్థత కలిగింది. దీంతో సేద తీరేందుకు సమీపంలోని ఓ చెట్టు కిందకు వెళ్లాడు. అయితే, ఆ ప్రదేశం పాకిస్థాన్ భూభాగమని గుర్తించలేకపోయాడు. ఫలితంగా సరిహద్దు దాటిన ఆయన్ను పాకిస్థాన్ రేంజర్లు అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలిసినప్పటి నుంచి సాహూ కుటుంబ సభ్యులు తీవ్ర వేదనకు గురవుతున్నారు. "దేశం కోసం సేవ చేస్తున్నాడు. మూడు వారాల క్రితమే సెలవు ముగించుకుని విధుల్లో చేరాడు. ఇప్పుడు పాకిస్థాన్ కస్టడీలో ఉన్నాడని అధికారులు చెప్పారు. మా అబ్బాయి ఎలా ఉన్నాడో తెలియడం లేదు. క్షేమంగా ఉన్నాడా? అసలు బతికున్నాడా? ఏం జరుగుతోంది? ఎప్పుడు ఇంటికి తిరిగొస్తాడో అర్థం కావడం లేదు" అని జవాన్ తండ్రి భోల్ నాథ్ సాహూ ఆవేదన వ్యక్తం చేశారు. "మంగళవారం రాత్రి ఆయన నాతో ఫోన్లో మాట్లాడారు. ఆ తర్వాత మళ్లీ ఫోన్ కలవలేదు. బుధవారం రాత్రి ఆయన స్నేహితుడు ఫోన్ చేసి విషయం చెప్పే వరకు మాకు తెలియదు. అప్పటి నుంచి ఏడుస్తూనే ఉన్నాం. మా ఏడేళ్ల బాబు 'నాన్నకు ఏమైంది?' అని అడుగుతున్నాడు. ఏం సమాధానం చెప్పాలో తెలియడం లేదు" అని పూర్ణం సాహూ భార్య కన్నీరుమున్నీరైంది. సాహూ విడుదల కోసం ఇరు దేశాల భద్రతా బలగాల మధ్య చర్చలు జరుగుతున్నాయని అధికారులు గురువారం రాత్రి ధృవీకరించారు. అయితే, ప్రస్తుతం ఆయన పరిస్థితిపై స్పష్టత లేదు. ఇదిలా ఉండగా, ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. తమ కుమారుడిని సురక్షితంగా విడిపించి తీసుకురావాలని ఆ కుటుంబం కేంద్రాన్ని కోరుతోంది.

## ఎన్టీఆర్ తలసేమియా కేర్ సెంటర్‌ను ప్రారంభించిన నారా భువనేశ్వరి..

మొదటి పేజి తరువాయి

తలసేమియా సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించామన్నారు. ఆ మాట ప్రకారం.. ఇప్పుడు 25 బెడ్స్‌తో తలసేమియా కేర్ సెంటర్‌ను ప్రారంభించటం ఆనందంగా ఉందన్నారు. తలసేమియా ఓ జెనిటిక్ వ్యాధి అని.. దాని చికిత్స ఎంతో ఖర్చుతో కూడుకున్నదని చెప్పారు. తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తం అవసరం ఉందన్నారు. రాబోయే వరల్డ్ తలసేమియా డే మే8 న వైజాగ్‌లో రన్ నిర్వహించనున్నట్లు నారా భువనేశ్వరి ప్రకటించారు. తలసేమియా బాధితులకు తామున్నామనే నమ్మకాన్ని పెంచేలా వారికి మద్దతుగా ఈ రన్ ఉంటుందని చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తిత ఎన్నో సేవా కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తున్నామని భువనేశ్వరి తెలిపారు. మే 8వ తేదీ 3 కె, 5 కే, 10 కె రన్‌లో పాల్గొన్నాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు భువనేశ్వరి. తమన్ మాట్లాడుతూ.. గతంలో తలసేమియా మ్యూజికల్ నైట్ కార్యక్రమంలో చేస్తానో అనుకున్నాను. చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్, బాలకృష్ణ ముందు పెర్ఫామ్ చేయడానికి టెన్షన్ వచ్చింది. కానీ, నారా భువనేశ్వరి సపోర్ట్ వల్ల మా టీమ్ బాగా చేయగలిగాము. సోషల్ సర్వీస్ చేయడంలో ఎంతో కిక్ లభించింది. నా ఈ 40 ఏళ్లలో ఎంతో హై చూశాను. జీవితమంతా నా చివరి శ్వాస వరకు మీ సేవాకార్యక్రమాల్లో పాల్గొంటాను. నారా భువనేశ్వరి గారు రిలాక్స్ అవ్వొచ్చు. కానీ, ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారు. వారిది గొప్ప మనసు. తలసేమియా గురించి నా చుట్టు పక్కల వారిని ఎడ్యుకేట్ చేస్తాను. మే 8వ తేదీన వైజాగ్‌లో తలసేమియా రన్‌లో నేను పాల్గొంటాను. అయితే, పరుగెత్తను కానీ నడుస్తానంటూ తమన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పేరు మీద చంద్రబాబు ఎన్టీఆర్ ట్రస్టను స్థాపించారు. ఈ ట్రస్టను భువనేశ్వరి చాలా సమర్థవంతంగా నడిపిస్తున్నారు. ప్రజలకు అండగా తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగానే తలసేమియా కేర్ సెంటర్‌ను ప్రారంభించారు. వైజాగ్ మే 8 న తలసేమియా రన్ కూడా నిర్వహించనున్నారు. మాకు సపోర్ట్ చేసిన తమన్ చేతుల మీదగానే తలసేమియా సెంటర్‌ను ప్రారంభించాలని నారా భువనేశ్వరి నిర్ణయించారని చెప్పారు.

## అన్నపై.. తమ్ముడు రూ.100 కోట్లకు పరువు నష్టం దావా

మొదటి పేజి తరువాయి

అంటూ కేశినేని నాని హెచ్చరించారు. ఆయన ట్వీట్ చేస్తూ.. తనకు తమ్ముడు కేసినేని చిన్ని పంపించిన పరువు నష్టం దావా లీగల్ నోటీసులను జత చేశారు. అన్న కేశినేని నానిపై తమ్ముడు కేశినేని చిన్ని రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఇటీవల ఉర్సా సంస్థకి భూ కేటాయింపులపై సీఎం చంద్రబాబుకు కేశినేని నాని లేఖ రాశారు. ఉర్సా కంపెనీలో కేశినేని చిన్ని బినామీలదని నాని అందులో పేర్కొన్నారు. అవాస్తవాలతో తన పరువుకి నష్టం కలిగించారంటూ అన్న నానిపై చిన్ని పరువు నష్టం దావా వేశారు. ఆయన పంపిన లీగల్ నోటీసులకు కేసినేని నాని స్పందిస్తూ ట్విట్టర్లో పోస్ట్ చేశారు. ' విజయవాడ సిట్టింగ్ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) నుండి నాకు ఇప్పుడే లీగల్ నోటీసు అందింది, ఆయన పరువు నష్టం కోసం రూ. 100 కోట్లు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తాను రాసిన బహిరంగ లేఖలో తాను చట్టబద్ధమైన ప్రశ్నలు లేవనెత్తానని తెలిపారు. విజయవాడ ప్రజలకు 10 సంవత్సరాలు పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించే గౌరవం తనకు లభించింది అన్నారు. తాను పారదర్శకంగా నిజాయితీగా పని చేశానని తెలిపారు. ముఖ్యమంత్రికి తాను రాసిన లేఖలో ప్రతి మాటకు కట్టుబడి ఉన్నానని త తెలిపారు. నన్ను బెదిరించడానికి నా నోరు మూయించటానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. తాను వాస్తవాలతో స్పందిస్తానన్నార. నిజం బెదిరింపులకు భయపడదు. నేను కూడా భయపడను... అని ఆయన పోస్టులో పేర్కొన్నారు.

### నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ

మొదటి పేజి తరువాయి

తక్షణమే నోటీసులు జారీ చేయాలన్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజ్ఞప్తికి ఢిల్లీ కోర్టులో తాత్కాలికంగా బ్రేక్ పడింది. సోనియా, రాహుల్ లకు నోటీసులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈడీ సమర్పించిన పత్రాల్లోని లోపాలను సరిదిద్దాలని, కేసుకు సంబంధించి మరింత నిర్ధారణతో కూడిన సరైన పత్రాలను అందించాలని న్యాయస్థానం దర్యాప్తు సంస్థను ఆదేశించింది."పూర్తిగా సంతృప్తి చెందే వరకు నేను అలాంటి ఉత్తర్వులు జారీ చేయలేను" అని న్యాయమూర్తి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ దశలో విచారణను ఆల స్యం చేయవద్దని, నోటీసులు జారీ చేయాలని ఈడీ తరపు న్యాయవాది కోరినప్పటికీ, న్యాయస్థానం అందుకు అంగీకరించలేదు. ఈ మేరకు కేసు తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు కోర్టు ప్రకటిం చింది. నేషనల్ హెరాల్డ్ కేసులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏప్రిల్ 9వ తేదీన చార్జిషీట్ దాఖలు చేసిన విషయం విదితమే. సుమారు రూ. 5,000 కోట్ల మేర మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ ఈ చార్జిషీట్‌లో ఆరో పించింది. ఈ పరిణామం సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై క్రిమినల్ విచారణ ప్రారంభించే దిశగా ఈడీ వేసిన కీలక అడుగుగా పరిగణిస్తున్నారు. ఈడీ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చార్జిషీట్‌లో ఐదుగురు వ్యక్తులు, రెండు కంపెనీలను నిందితులుగా పేర్కొన్నారు. వీరిలో గాంధీ కుటుంబానికి నియంత్రణ వాటా ఉన్న యంగ్ ఇండియన్ సంస్థతో పాటు, గాంధీ కుటుంబానికి సన్నిహితులుగా భావించే కాంగ్రెస్ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా, సుదూబేమన్ వంటి వారు ఉన్నట్లు తెలుస్తోంది. మనీలాండరింగ్‌కు సంబంధించిన లావా దేవీలు, నిధుల మళ్లింపును ధృవీకరించే పత్రాలను కూడా ఈడీ కోర్టుకు సమర్పించినట్లు సమాచారం. గత కొన్నేళ్లుగా ఈ కేసుకు సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు దివంగత కాంగ్రెస్ కోశాధి కారులు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్‌లను కూడా ఈడీ గతంలో పలుమార్లు ప్రశ్నించింది. వారి వాం గ్మూలాలను కూడా ప్రాసిక్యూషన్ ఫిర్యాదులో చేర్చినట్లు భావిస్తున్నారు. తాజాగా కోర్టు ఆదేశాలతో, ఈడీ అద నపు పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. మే 2న జరిగే విచారణలో తదుపరి పరిణామాలు వెల్లడి కానున్నాయి.

### రెవెన్యూ మంత్రి పేరిట వసూళ్లు.. ఇద్దరు అరెస్టు.. మంత్రి పొంగులేటి హెచ్చరిక

మొదటి పేజి తరువాయి

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( వయస్సు 34), మచ్చ సురేష్ ( వయస్సు 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పిఠాపురంలో 9 నెలల్లో రూ. 100 కోట్ల అభివృద్ధి..

మొదటి పేజి తరువాయి



ప్రస్తుతం 30 పడకలతో ఉన్న ఈ ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయనున్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమానికి పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. ఇక పిఠాపురంలో పవన్ కల్యాణ్ రికార్డు విజయం సాధించారు. ఏకంగా 51 వేల మెజారిటీతో విజయం సాధించారు. అయితే ఎన్నికల ప్రచార సభల్లో పవన్ కల్యాణ్ పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రి నిర్మిస్తానని మాటిచ్చారు. అన్న మాటకు కట్టుబడి ఇవాళ పిఠాపురంలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేశారు. రూ.34 కోట్ల అంచనా వ్యయంతో పిఠాపురంలో ఈ ఆస్పత్రిని నిర్మించనున్నారు. ఈ ఆస్పత్రిలో రెండు కొత్త బ్లాకులు, ఓపీ వార్డు, మార్చురీ వార్డు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, అధునాతన మెషీన్లు అందుబాటులోకి రానున్నట్లు అధికారులు తెలిపారు. ఆస్పత్రి నిర్మాణం ద్వారా పిఠాపురం నియోజకవర్గంలోని 3 లక్షల మంది ప్రజలతోపాటు ఆరు పరిసర మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉంటుందని సమాచారం. ఆస్పత్రి శంకు స్థాపన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడారు. 30 పడకల ఆసుపత్రిని 100 పడకలకు పెంచడం ఈ అభివృద్ధి ప్రస్థానంలో ఒక భాగమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. "అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి పని చేస్తున్నాం" అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. పిఠాపురంలో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి స్థాయిని పెంచుతున్నామని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పవన్ కళ్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పాకిస్తానీ పౌరులందరినీ త్వరగా పాకిస్తాన్‌కు పంపండి

మొదటి పేజి తరువాయి

పాకిస్తానీ యులం దరినీ బహిష్కరించాలని, పాకిస్తాన్‌కు సంబ ంధించిన అన్ని వీసాలను రద్దు చేయాలని సూచనలు జారీ చేసింది. హోం మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం, ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమావేశం తర్వాత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాకిస్తాన్‌కు సంబంధించిన అన్ని వీసాలను రద్దు చేయాలని కోరారు. ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కూడా మాట్లాడారు. తమ తమ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్తానీ పౌరులందరినీ గుర్తించి, వారు త్వరగా పాకిస్తాన్‌కు తిరిగి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ముఖ్యమంత్రులను కోరారు. అధికారులతో సమావేశం తర్వాత హోంమంత్రి ఈ పెద్ద నిర్ణయం తీసుకున్నారు. పహల్గామ్ దాడి తరువాత పాకిస్తాన్‌పై కేంద్రం కఠిన నిర్ణయాలకు సిద్ధమయ్యింది. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా స్వయంగా ఫోన్ చేశారు. పాకిస్తాన్ పౌరులను గుర్తించి వెనక్కి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పాకిస్తానీయుల అన్ని వీసాలను కేంద్రం రద్దు చేసినట్లు గుర్తు చేశారు. తాత్కాలిక వీసాలను కూడా రద్దు చేశారు. దేశవ్యాప్తంగా అక్రమంగా ఉంటున్న పాక్ పౌరులను గుర్తించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో పాక్ పౌరులపై పోలీసులు నజర్ పెట్టారు. పాక్ పౌరుల వివరాలు సేకరించారు. హైదరాబాద్‌లో 208 మంది పాక్ పౌరులు ఉన్నట్టు గుర్తించారు. రెండు రోజుల్లో పాక్ వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో హైఅలర్ట్ ప్రకటించి, వారిని వెనక్కి పంపేందుకు చర్యలు చేపట్టింది తెలంగాణ పోలీస్ శాఖ. గురువారం(ఏప్రిల్ 24) ముందుగా, ఏప్రిల్ 27 నుండి పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు భారతదేశం ప్రకటించింది మరియు పాకిస్తాన్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు వీలైనంత త్వరగా తమ దేశానికి తిరిగి రావాలని సూచించింది. వీసాలను రద్దు చేయాలనే నిర్ణయం ఇప్పటికే హిందూ పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన దీర్ఘకాలిక వీసాలకు వర్తించదని, వారి వీసాలు చెల్లుబాటులో ఉంటాయని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.



రెండు రోజుల క్రితం బుధవారం(ఏప్రిల్ 23), ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో, పాకిస్తాన్‌పై అనేక కఠినమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పాకిస్తాన్ జాతీయులకు భారతదేశం జారీ చేసిన అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలను ఏప్రిల్ 27 నుండి రద్దు చేస్తామని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే, పాకిస్తాన్ పౌరులకు జారీ చేసిన వైద్య వీసాలు ఏప్రిల్ 29 వరకు మాత్రమే చెల్లుబాటులో ఉంటాయి. భారతదేశంలో నివసిస్తున్న పాకిస్తానీ పౌరులందరూ వారి వీసా గడువు ముగిసేలోపు దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో పాటు, భారత పౌరులు కూడా పాకిస్తాన్‌కు వెళ్లవద్దని, పాకిస్తాన్‌లో ఉన్న భారతీయ ప్రజలు త్వరగా తమ దేశానికి తిరిగి రావాలని సూచించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి కారణంగా రెండు దేశాల మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ దాడిలో 28 మంది మరణించారు. అంతకుముందు, నవంబర్ 26, 2008న ముంబై ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం కఠినమైన చర్యలు తీసుకుంది. పాకిస్తాన్ పౌరులకు వీసా సేవలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

### కోనసీమ జిల్లాలో... సీబీఐ అధికారులం అంటూ రూ.30 లక్షలకు టోకరా

అమరావతి : అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో సైబర్ నేరగాళ్లు తెగబడ్డారు. తాము సీబీఐ అధికారులమని బెదిరించి, ఓ విశ్రాంత ఉద్యోగిని నుంచి ఏకంగా రూ. 30 లక్షలు కాజేశారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, కొత్తపేటకు చెందిన ఓ మహిళ ఇటీవల రిటైర్ అయ్యారు. ఆమె తన బ్యాంకు ఖాతాలో సుమారు రూ.30 లక్షల నగదు జమ చేశారు. ఈ లావాదేవీని సైబర్ నేరగాళ్లు పసిగట్టారు. అనం తరం, వారు సదరు మహిళ వ్యక్తిగత వివరాలు సేకరించారు. ఆ తర్వాత, ఆమెకు ఫోన్ చేసి తాము సీబీఐ అధికారులమని పరిచయం చేసు కున్నారు. ఓ కేసు విషయంలో ఆమె ప్రమేయం ఉందని, తీవ్రమైన పరి ణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నమ్మబలికారు. అంతటితో ఆగకుండా, ఆమెకు వీడియో కాల్ చేసి, తాము చెప్పినట్లు డబ్బు ఇవ్వక పోతే ఆమె కుమారులను హతమారుస్తామని తీవ్రంగా బెదిరించారు. ఊహించని ఈ పరిణామంతో తీవ్ర భయాందోళనకు గురైన బాధితు రాలు, వారు చెప్పిన సూచనల మేరకు ఆన్‌లైన్ ద్వారా విడతలవారీగా రూ.30 లక్షల మొత్తాన్ని వారు సూచించిన బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. డబ్బు మొత్తం బదిలీ చేసిన తర్వాత, అనుమానం వచ్చి ఆరా తీయగా తాను మోసపోయానని బాధితురాలు ఆలస్యంగా గ్రహించారు. వెంటనే తేరుకుని, జరిగిన మోసంపై కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సైబర్ నేరగాళ్లు ఉపయోగించిన ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి బెదిరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచిస్తున్నారు.

## మావోయిస్టులపై ఉక్కుపాదం : మూడు రాష్ట్రాల సరిహద్దులో భీకర ఆపరేషన్

మొదటి పేజి తరువాయి

'మావోయిస్టు బెటాలియన్ నెం.1' స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్ కొనసాగుతోంది. సుమారు 10,000 మంది ఎలైట్ కమాండోలు ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. ఛత్తీస్‌గఢ్ డీఆర్జీ, తెలంగాణ గ్రేహౌండ్స్, మహారాష్ట్ర సి-60 బలగాలు సంయుక్తంగా మావోయిస్టుల ప్రధాన స్థావరాన్ని చుట్టుముట్టాయి. మావోయిస్టు కీలక కమాండర్లు హిడ్మా, దామోదర్, దేవా, వికాస్‌లతో పాటు వందలాది మంది మావోయిస్టులు ఈ దిగ్బంధంలో చిక్కుకున్నారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. మావోయిస్టులకు 'లొంగిపోవడం లేదా మరణించడం' తప్ప మరో మార్గం లేని పరిస్థితి ఏర్పడిందని బలగాలు పేర్కొన్నాయి. గత 72 గంటలుగా భద్రతా బలగాలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ముందుకు సాగుతున్నాయి. మావోయిస్టులు అమర్చిన ఐఈడీలు, స్నైపర్ల దాడులను తప్పించుకుంటూ కొండ ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టాయి. మావోయిస్టుల ఆహారం, నీటి సరఫరా మార్గాలను బలగాలు పూర్తిగా నియంత్రణలోకి తీసుకున్నాయని, దీంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం. ఇప్పటికే జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మరణించినట్లు తెలుస్తోంది. ఆకాశంలో హెలికాప్టర్లు, డ్రోన్లు నిఘా ఉంచగా, భూమిపై బలగాలు ముందుకు సాగుతున్నాయి. కర్రెగుట్ట కొండలను వందలాది ఐఈడీలతో నింపేశామని, గ్రామస్థులు అటువైపు రావొద్దని మావోయిస్టు శాంత పేరుతో ఓ లేఖ విడుదలైంది. అయినా బలగాలు వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్ హోంమంత్రి విజయ్ శర్మ, ఏడీజీ వివేకానంద సిన్హా, సీఆర్పీఎఫ్ ఐజీ రాకేష్ అగర్వాల్, బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ ఈ ఆపరేషన్‌ను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. గత రెండేళ్లలో ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు 300 మందికి పైగా మావోయిస్టులను మట్టుబెట్టాయి. కేవలం 2024లో 163 మంది, 2025 మొదటి మూడు నెలల్లోనే 142 మంది మావోయిస్టులు వివిధ ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఈ తీవ్రస్థాయి ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి.

## దంచికొడుతున్న ఎండలు.. తెలంగాణలోని ఆ జిల్లాలకు తీవ్ర హెచ్చరికలు జారీ

మొదటి పేజి తరువాయి

ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే ప్రమాదం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. దీంతో ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు.మరోవైపు రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలోని 7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు అధికారులు. ఈ మేరకు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కొమరం భీమ్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేశారు. ఈ జిల్లాలలో 44 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి ప్రాంతాల్లోనూ ఎండల తీవ్రత అధికం అయ్యే ప్రమాదం ఉందని సమాచారం. మరో 4 రోజులపాటు తెలంగాణలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఏప్రిల్ 24న ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, రామగుండం, మహబూబ్ నగర్, ఖమ్మం, హనుమకొండలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పేర్కొ న్నారు.మరోవైపు తెలంగాణలోని పలు జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. దక్షిణ తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఇక శని, ఆది వారాల్లో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలుంటాయని ఐఎండీ అంచనా వేసింది.వేసవిలో ఎండల నుంచి రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వడదెబ్బ తగలకుండా ఉండటానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. రోజూ కనీసం 8 నుంచి 10 గ్లాసుల నీరు తాగాలి. దాహం వేసినా, వేయకపోయినా నీరు తాగడం అలవాటు చేసుకోవాలని సూ చిస్తున్నారు. అలాగే నీటికి బదులు కొబ్బరి నీరు, మజ్జిగ, నిమ్మరసం వంటివి కూడా తీసుకోవచ్చు చెబుతున్నారు.

### పోరాడి ఓడిన - హైదరాబాద్ - బీజేపీ.. ఆ పార్టీ నేతలూ.. ఓటేయలేదు!

మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా.. 112 మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 31 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు.. ఇతర ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. వీరిలోనూ ఒక్క బీజేపీకి చెందిన వారే ఆరుగురు ఉన్నారు. మిగిలిన 22 మంది బీజేపీ కార్పొరేటర్లతో కలుపుకుంటే.. ఆ పార్టీ తరపున ఎమ్మెల్సీగా బరిలో నిలిచిన గౌతం రావుకు 28 ఓట్లు గ్యారెంటీగా వచ్చి తీరాలి.కానీ.. శుక్రవారం ఉదయం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో గౌతం రావుకు కేవలం 25 ఓట్లు మాత్రమే పడ్డాయి. అంటే.. మరో మూడు ఓట్లు పడలేదు. వీరిలో రాజాసింగ్ ఓటేయలేదని భావిస్తున్నారు. ఇక, మరో ఇద్దరు ఎవరు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇక, ఫలితాల ప్రకారం చూసుకుంటే.. ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ కు మొత్తం 112 ఓట్లలో 63 ఓట్లు ఆయన సొంతమయ్యాయి. అయితే.. బీఆర్ ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు ఏడుగురు కూడా పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. మిగిలిన వారిలో కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా.. కొందరు పోలింగ్‌కు హాజరు కాలేదు. ఈ పరిణామాలతో ఓటింగ్ శాతం తగ్గినా.. బీజేపీకి పడాల్సిన ఓట్లు కూడా.. పడకపోగా.. 3 ఓట్లు తగ్గడం.. కమలం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.ం

## భారత్ X పాకిస్థాన్... ఎవరి బలం ఎంత?

మొదటి పేజి తరువాయి

ప్రపంచ దేశాల సైనిక శక్తిని అంచనా వేసే గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్-2025 తాజా నివేదిక, భారత్ మరియు పాకిస్థాన్ దేశాల మధ్య సైనిక సామర్థ్యంలో ఉన్న వ్యత్యాసాలను స్పష్టంగా వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ సైనిక శక్తి ర్యాంకింగ్స్‌లో భారత్ నాలుగో స్థానంలో ఉండగా, పాకిస్థాన్ పన్నెండో స్థానంలో నిలిచింది. ఇరు దేశాల మధ్య మానవ వనరులు, వైమానిక, భూతల, నౌకాదళ బలాల్లో గణనీయమైన తేడాలు ఉన్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. గ్లోబల్ ఫైర్‌పవర్ ఇండెక్స్ 2025 నివేదిక ప్రకారం, భారత్ పవర్ ఇండెక్స్ స్కోరు 0.1184 కాగా, పాకిస్థాన్ స్కోరు 0.2513గా నమోదైంది. తక్కువ స్కోరు అధిక సైనిక సామర్థ్యాన్ని సూచిస్తుంది.

మానవ వనరులు : సైనిక సిబ్బంది విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యంలో ఉంది. సుమారు 140 కోట్ల జనాభా కలిగిన భారత్‌లో 14,55,550 మంది క్రియాశీలక సైనికులు ఉండగా, 11,55,000 మంది రిజర్వ్ సిబ్బంది, 25,27,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. మరోవైపు, దాదాపు 25 కోట్ల జనాభా కలిగిన పాకిస్థాన్‌లో 6,54,000 మంది క్రియాశీలక సైనికులు, 5,50,000 మంది రిజర్వ్ సిబ్బంది, 5,00,000 మంది పారామిలిటరీ దళాలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

వైమానిక దళ బలాబలాలు

వైమానిక శక్తిలోనూ భారత్ గణనీయమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. భారత్ వద్ద మొత్తం 2,229 విమానాలు ఉండగా, పాకిస్థాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి. కీలకమైన యుద్ధ విమానాల సంఖ్యలో భారత్ (513)... పాకిస్థాన్ (328) కంటే ముందుంది. అలాగే, భారత్ వద్ద 80 ఎటాక్ హెలికాప్టర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద 57 ఉన్నాయని నివేదిక తెలిపింది.

భూతల సైనిక శక్తి : భూతల దళాల సామర్థ్యాన్ని పరిశీలిస్తే, భారత్ వద్ద 4,201 యుద్ధ ట్యాంకులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఆర్మర్డ్ వాహనాల సంఖ్యలో భారత్ (1,48,594)... పాకిస్థాన్ (17,516) కన్నా చాలా ముందుంది. అయితే, మొబైల్ రాకెట్ వ్యవస్థల విషయంలో పాకిస్థాన్ (600)... భారత్ (264) కంటే ఎక్కువ సంఖ్యను కలిగి ఉన్నట్లు గణాంకాలు చూపుతున్నాయి.

నౌకాదళ సామర్థ్యం : నౌకాదళ బలం విషయంలో భారత్ స్పష్టమైన ఆధిక్యాన్ని కలిగి ఉంది. భారత్ వద్ద మొత్తం 293 నౌకాదళ ఆస్తులు ఉండగా, పాకిస్థాన్ వద్ద 121 ఉన్నాయి. ముఖ్యంగా, భారత్ రెండు విమాన వాహక నౌకలను కలిగి ఉండగా, పాకిస్థాన్ వద్ద ఒక్కటి కూడా లేదు. జలాంతర్గాముల సంఖ్యలో భారత్ (18) పాకిస్థాన్ (8) కన్నా ముందుంది. అలాగే, భారత్ వద్ద 13 డిస్ట్రాయర్లు ఉండగా, పాకిస్థాన్ వద్ద అవి లేవని నివేదిక వెల్లడించింది.

రక్షణ బడ్జెట్ వ్యత్యాసం : రక్షణ రంగంపై చేసే ఖర్చులో ఇరు దేశాల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. భారత్ వార్షిక రక్షణ బడ్జెట్ సుమారు 75 బిలియన్ డాలర్లు కాగా, పాకిస్థాన్ రక్షణ బడ్జెట్ 7.64 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ గణాంకాలు సైనిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో వనరుల లభ్యతలో ఉన్న తేడాను సూచిస్తున్నాయి.

## దేశప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకే ఈ దాడి.. ఐక్యమత్యంతో ఉగ్రవాదానికి ఎదుర్కొంటాంః రాహుల్

మొదటి పేజి తరువాయి

సీఎం ఒమర్ అబ్దుల్లాతో భేటీ అయ్యారు రాహుల్. దాడి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జమ్ముకశ్మీర్ ప్రజలను టార్గెట్ చేయడం తగదని రాహుల్ గాంధీ అన్నారు. ప్రభుత్వం ఏ చర్యలు తీసుకున్నా కాంగ్రెస్ సమర్థిస్తుందన్నారు. దేశ ప్రజలను మతం పేరుతో విడగొట్టేందుకే ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడ్డారని రాహుల్ మండిపడ్డారు. ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ శుక్రవారం(ఏప్రిల్ 25) శ్రీనగర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితులను కలిశారు. ఆ తర్వాత రాహుల్ గాంధీ మాట్లాడుతూ, సోదరుల మధ్య చిచ్చుపెట్టేందుకే ఉగ్రవాదులు ఈ సంఘటనకు పాల్పడ్డారని, కానీ భారతీయులు ఐక్యంగా ఉన్నారని, ఉగ్రవాదుల ప్రయత్నం విఫలమవుతుందని అన్నారు. ఇక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి, వారికి సహాయం చేయడానికి తాను ఇక్కడికి వచ్చానని రాహుల్ గాంధీ అన్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలందరూ ఈ దాడిని ఖండించారు. దేశం మొత్తం బాధితులకు అండగా నిలుస్తుందన్నారు. గురువారం(ఏప్రిల్ 24) కేంద్ర ప్రభుత్వంతో అఖిలపక్ష సమావేశం నిర్వహించామని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ సమావేశంలో ప్రతిపక్షాలు ఉగ్రవాద దాడిని ఐక్యంగా ఖండించాయని గుర్తు చేశారు. ఉగ్రవాదులపై చర్యకు ప్రతిపక్షం పూర్తిగా మద్దతు ఇస్తుందని సమావేశంలో తన ప్రతిపక్షం ప్రభుత్వానికి స్పష్టంగా చెప్పిందని ఆయన అన్నారు. పహల్గామ్‌లో ఏమి జరిగినా, దాని వెనుక సమాజాన్ని విభజించి, సోదరుల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్ర దాగి ఉందని ఆయన అన్నారు. కానీ దేశంలోని ప్రతి పౌరుడు, ప్రతి భారతీయుడు ఐక్యంగా ఉండటం చాలా ముఖ్యమన్నారు. ఉగ్రవాదుల ప్రయత్నాలను మనం కలిసికట్టుగా తిప్పికొట్టాలంటే అందరూ కలిసి నిలబడటం ముఖ్యమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.కాశ్మీర్ తోపాటు దేశంలోని ఇతర ప్రాంతాలకు చెందిన కొంతమందిపై దాడి చేయడం బాధగా ఉందని, మనమందరం కలిసి నిలబడి, ఐక్యంగా ఉండి, ఈ హేయమైన చర్యతో పోరాడి, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించడం చాలా ముఖ్యం అని రాహుల్ గాంధీ అన్నారు. ఆ తర్వాత కాశ్మీర్ ముఖ్యమంత్రి మర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్‌ను కూడా కలిశారు. వారు ఏమి జరిగిందో వివరించారు. కాంగ్రెస్ పార్టీ తరుపున వారికి పూర్తిగా మద్దతు ఇస్తామని వారిద్దరికీ హామీ ఇచ్చానని రాహుల్ అన్నారు. దీనితో పాటు, రాహుల్ గాంధీ శ్రీనగర్‌లో పార్టీ నాయకులతో కూడా సమావేశం నిర్వహించారు.

## ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య -ఎండి అఖిల్ పాషా




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని వలిగొండ జామా మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండి అఖిల్ పాషా పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముస్లింలు పహల్గాం ముష్కర దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకొని దాడికి పూనుకోవడం క్రూరమైన చర్య అని, ఇలాంటి అమానవీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉగ్రముకలను అంతమొందించాలని కోరారు. హింసాత్మక సంఘటనలకు ఇస్లాం పూర్తిగా విరుద్ధమని, ఖురాన్ కు ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇమాం రహ్మత్ రజా,ఎండి యూసుఫ్, దాదా ఫక్రుద్దీన్, ఎండి జిలాని, ఎండి ఖుర్షీద్, ఎండి షరీఫ్, ఎండి జాని పాషా,ఎండి ఎస్దాని, మక్సుద్ ఖాన్,ఎండి షనూర్, సమీయుద్దీన్, యూత్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, షరీఫ్, షఫీ, మహమూద్,ఆజం, ఆరిఫ్, జాహేద్,ఆబ్బు,జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి యాదయ్య బొంబాయి అకస్మాత్తుగా మృతి చెందారు వారి యొక్కకుటుంబ సభ్యులకి ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5,000/ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలి -మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):ఏప్రిల్ 27 న ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లక్షలాది ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరిన వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ ఏర్పడి 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా మన ప్రియతమ నాయకులు భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ఆధ్వర్యంలో రజతోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ సమావేశానికి వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 9 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ చేసి బయలుదేరవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వలిగొండ మండలం నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా నమోదు సేకరణ కార్యక్రమం ప్రారంభం




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో సాగుతున్న ఉద్యమకారుల ఆత్మగౌరవం సంక్షేమం ధ్యేయంగా గత ఏడు సంవత్సరాలుగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ శుక్రవారం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల బయోడేటా సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులు ప్రతి ఒక్కరు తమ ఉద్యమ నేపథ్యాన్ని సంబంధించిన ఆధారాలను బయోడేటాగా నింపి ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కు నేటి నుండి మే 5 వ తేదీ లోగా అందజేయాల్సిందిగా పేర్కొన్నారు. తొలి బయోడేటా నమోదు పత్రాన్ని ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు గంధ మల్ల మల్లమ్మ ఫోరం నాయకులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహబూనగర్ జిల్లాకు వచ్చిన పిసిసి పరిశీలకులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): మహబూనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడ్ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితో కలిసి నూతనగా ఏర్పడ భూ భారత్ చట్టం గురించి ఏర్పార్చిన అవగాహన సదస్సు కు హాజరై మాట్లాడడం జరిగింది. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ నెల 29న జరగబోయే జిల్లా పార్టీ సమావేశానికి అధ్యక్షులు మరియు అల్కా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య నాయకులు మండల జిల్లా రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దబ్బేట రమేష్ మరియు అడిదెల చంద్ర రెడ్డి, స్థానిక జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ




తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు ( శుభోదయం న్యూస్)పహాల్గంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా మరియు ఉగ్రదాడిలో మరణించిన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఛత్రపతి శివాజీ సేన జైపూర్ మండల్ ఆధ్వర్యంలో ఇందార%శీ% కేంద్రంగా క్రొవొత్తుల ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన సభ్యులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని, నల్ల బ్యాడ్జీలు ధరించి మృతులకు సంతాపం వ్యక్తపరిచారు.హిందూ దేశంలో హిందువులను లక్ష్యంగా చేసుకొని ఇలాంటి క్రూరమైన దాడులు చేయడాన్ని ఛత్రపతి శివాజీ సేన తీవ్రంగా ఖండించింది. శివాజీ సేన సభ్యులు మాట్లాడుతూ.. మనం ఇక్కడ కులాల వారీగా విడిపోయి ఉండటం, హిందువులుగా ఐకమత్యంగా లేకపోవడం వంటివి కూడా ఇలాంటి అకృత్యాలు జరగడానికి కారణం అవుతున్నాయి అని పేర్కొన్నారు. సరిహద్దుల్లో దేశాన్ని రక్షించే సైనికుల మాదిరిగానే, స్వధర్మాన్ని రక్షించే వీర సైనికులుగా మరియు శివాజీ వారసులుగా ఛత్రపతి శివాజీ సేన పని చేస్తుంది అని తెలిపారు. మతాల్ని గౌరవిస్తాం, కానీ హిందుత్వం జోలికి వస్తే మాత్రం తాట తీస్తాం అని ఈ సందర్భంగా హెచ్చరించారు.??

## ఈనెల 27న జరిగే చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి




శుభోదయం న్యూస్/ రంగారెడ్డి జిల్లాబీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని, ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్‌లోనీ ఫణిగిరి కాలనీ తెలంగాణ చౌరస్తాలో శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో జెండా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్నాలుగేళ్లు ఉద్యమం, పదేళ్లు ప్రభుత్వంలో.. ఇప్పుడు ఏడాదిన్నరగా ప్రతిప క్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ పక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కొత్తపేట, చైతన్యపురి మాజీ కార్పొరేటర్లు సాగర్ రెడ్డి, విటల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తోట మహేష్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్ నాగలక్ష్మి, చంద్రశేఖర్, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, కడియం మోహన్, ప్రవీణ్ కుమార్, సాయినాథ్ రాజ్, సాయి యాదవ్, సుబ్బు, సుధాకర్, తరుణ్, పవన్, గణేష్, వల్లీ, ఆసిఫ్, శ్రీహరి, పవన్, నరేష్, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడి అమానవీయం దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకే ఉగ్రదాడి

### నేషనల్ హ్యూమన్ రైట్స్ టేక్మాల్ మండల అధ్యక్షులు పవన్



టేక్మాల్ మండలం రిపోర్టర్ కృష్ణ (శుభోదయం న్యూస్) దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ ఇస్లాం మత చాందాసవాద ఉగ్రవాదులు మారన హోమం సృష్టించారని నేషనల్ హ్యూమన్ రైట్స్ టేక్మాల్ మండల అధ్యక్షులు పవన్ అన్నారు జమ్మూ కాశ్మీర్ లోని అనంత నాగు జిల్లాలో పహల్గం ప్రాంతంలోని బైసరీస్ వ్యాలీలో పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లాం మత చాందస ఉగ్రవాదులు భారత యాత్రికుల పైన జరిపిన మారణ హోమాన్ని ఖండించారు మతం పేరుతో మారన హోమం సృష్టించాలనుకోవడం మూర?త్వమని ఉగ్రవాద అరాచకాలకు మతం ప్రామాణికమైందని అన్నారు ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకోవడానికి కాశ్మీరులో రక్త పాతం సృష్టించి భారతదేశమును అస్థిరపరచెందుకు చేసిన ప్రయత్నం సఫలం కాదన్నారు ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ తరపున ఖండిస్తున్నా అని అన్నారు మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని గాయపడిన వారికి సానుభూతిని తెలియజేస్తున్నా అని తెలిపారు కుల మత ప్రాంత భేదాలు లేకుండా సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్న మన భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారను హోమం సృష్టించుకోవడం అవివేకమని అన్నారు

## పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నా -జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈతప రాములు



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఈతప రాములు ఒక ప్రకటనలో ఏప్రిల్ 22 న జరిగినటువంటి ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించడం నన్ను కంటతడి పెట్టించిందని అని ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి.బార్డర్ సెక్యూరిటీని మరింత ప్రతిష్టం చేయాలి, ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి తీవ్రవాదాన్ని తుద ముట్టించాలని ఈ సందర్భంగా వారు మాట్లాడారు,దేశ పౌరులందరూ ఒక్కతాటిపై నిలబడి దేశ భవిష్యత్తు కై ప్రభుత్వంతో కలిసి పోరాడాలని అని అన్నారు.

## : గులాబి జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మళ్లీ కేసిఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారుబిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలిఈ రజతోత్సవ సభ దేశ చరిత్రలోనే పెద్ద బహిరంగ సభఊరువాడ ఉప్పెనలా కదిలిరావాలికాంగ్రెస్ పాలనకు ప్రజలు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారు20 నెలల్లోనే కాంగ్రెస్ కు రాష్ట్రంలో ఎదురుగాలి మొదలైందిఈనెల 27 ఊరూరా గులాబీ జెండాలు ఎగురవేసి సభకు తరలిరావాలిగులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష అని ...ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన వస్తే బాగుందని ముక్తకంఠంతో కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వానికి 20 నెలల్లోనే ఎదురుగాలి మొదలైందని బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, మాయదారి కాంగ్రెస్ ఎప్పుడు దిగిపోతుందని ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పాలనలో అన్నీ వర్గాల ప్రజలు మోసపోతున్నారని పేర్కొన్నారు.పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలంతా ఆత్మగౌరవంతో బ్రతికారని కేసీఆర్ గారు పదేళ్ళలో రైతులకు రైతుబంధు, రైతులు మరణిస్తే 5లక్షల రైతుభీమా, ఆసరా పెన్షన్లు, వ్యవసాయానికి 24 గంటల విద్యుత్, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు, ఆడబిడ్డల పెళ్లికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులు ఇచ్చి కేసీఆర్ ప్రజలకు అండగా నిలిచారని అన్నారు.రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని 14 ఏళ్ళు పోరాటం చేసి సాధించి కేసీఆర్ పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. మళ్లీ ప్రజలు కేసీఆర్ పాలన కోరుతున్నారని ఎన్నికలు ఎప్పుడొచ్చిన బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు.బిఆర్ఎస్ రజతోత్సవ సభ దేశాచరిత్రలోనే పెద్ద సభ అని, బిఆర్ఎస్ నాయకులు,అభిమానులు, ఊరూవాడా ఉప్పెనల కదిలి రావాలని అన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు వేలాదిమంది తరలి రావాలి



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):27-04-2025 ఆదివారం నాడు జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎలుకతుర్తిలో జరగబోయే బహిరంగ సభకు ములుగు జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ వేలాదిగా ములుగు జిల్లా నుంచి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు హాజరై . సభను విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాను అంతే కాకుండా మన ములుగు జిల్లాకు తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానం ఉంది భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భవించిన తర్వాత కల్యాణ లక్ష్మి పథకానికి నాంది మన ములుగు జిల్లా అలాగే ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలకు మనం ములుగు జిల్లా నాంది కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలని ఎన్నో సంక్షేమ పథకాలను మళ్లీ ములుగు నుంచే ప్రారంభించాలని ములుగు జిల్లా నుంచి ప్రజల అధికంగా సభకు హాజరై విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మీ నిమ్మగడ్డ ప్రవీణ్ భారత రాష్ట్ర సమితి పార్టీ యూత్ నాయకులు ములుగు జిల్లా

## జమ్మూ కాశ్మీర్ పహాల్గాం ఉగ్రదాడి ని ఖండిస్తూ బీర్కూర్ లో నిరసన కార్యక్రమం.



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో ఉగ్ర దాడిని ఖండిస్తూ నేడు బీర్కూరు పట్టణ కేంద్రం లో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారుజమ్ము కాశ్మీర్ లోని పహల్గాంలో అత్యంత క్రూరంగా దాడి చేసి 28మంది భారత పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన చర్య , జమ్మూ కాశ్మీర్ పర్యటక కేంద్రానికి పర్యటకులుగా దేశ విదేశాల నుండి.. కుటుంబాలతో.. నూతన దంపతులు హనీమూన్ కు వచ్చి ఆనందంగా గడుపుదామని పర్యటించడానికి వచ్చారు.. ఇంతలోనే మానవత్వం మరిచిన మతపిశాచకులు ఈ దాడి దుర్మార్గ చర్యగావ్యక్తం చేయడం జరిగింది. సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి మతం అడిగి మరీ కాల్పులు జరిపి, దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా అభివర్ణిస్తున్నామన్నారు. 28మంది పౌరులు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఉగ్రముఖలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. అందులో తెలుగు రాష్ట్ర యువకులు కూడా ఉన్నారు, టెర్రర్ ఎటాకు యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోందిఈ దాడి తీవ్రమైన దిగ్భ్రాంతికరం. ఇది అమానవీయ చర్య, క్షమించరానిది. ఉగ్రదాడులకు పాల్పడే వారిపై యావత్ దేశం ఐక్యంగా పోరాడుతుంది. అని బీర్కూర్ పట్టణ ప్రజలు తెలిపారు

## బీర్కూరు లో పూర్వవిధ్యర్తుల ఆత్మీయ సమ్మేళనం.




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీర్కూర్లో 1999-2000 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థుల మాట్లాడుతూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపి సాంస్కృత నృత్యాలు నిర్వహించినట్టు తెలిపారు. అలాగే వాలకు చదువు చెప్పిన గురువులకు మర్యాదపూర్వకంగా సన్మాన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు.

## పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా సూరారం డాక్యుమెంట్ రైటర్ల నిరసన




శుభోదయం,కుత్బుల్లాపూర్ :పహల్గామ్ ఉగ్రదాడి పట్ల దేశ వ్యాప్తంగా ఆవేదన వ్యక్తమవుతున్న తరుణంలో, కుత్బుల్లాపూర్ , సూరారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే డాక్యుమెంట్ రైటర్లు తనదైన శైలిలో నిరసన తెలిపారు. ఏప్రిల్ 22న జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రదాడిలో 28 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయిన దారుణ సంఘటనపై డాక్యుమెంట్ రైటర్లు శుక్రవారం నల్ల బ్యాచులు ధరించి తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం ప్రతినిధి రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, "దేశ భద్రతను ఛిన్నాభిన్నం చేయాలని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. అమరులైన 28 మంది కుటుంబాల పట్ల మేము ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి," అని వ్యాఖ్యానించారు. దేశ భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, అమాయకుల ప్రాణాలు పోనివ్వకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు డాక్యుమెంట్ రైటర్లు పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ భావాలను వ్యక్తపరిచారు. ఇలాంటి సంఘటనలపై సమాజం మేల్కొని సంఘీభావంతో స్పందించడం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు.

## దివ్యాంగురాలు జీవనోపాధికి టిఫిన్ హొటల్ ఏర్పాటు



ఒంగోలు, శుభోదయం న్యూస్: దివ్యాంగురాలు నాగలక్ష్మి కి సూర్యశ్రీ ట్రస్ట్ అండగా ఉంటుంది, మండవ మురళీకృష్ణ..... సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒంగోలు ప్రకాశం భవనం అన్న క్యాంటీన్ దగ్గర అంబేద్కర్ భవన్ రోడ్డు లో దివ్యాంగురాలు నాగలక్ష్మి కి టిఫిన్ హొటల్ ఈరోజు సూర్య శ్రీ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ప్రారంభించారు. ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష



మాట్లాడుతూ నాగమణి కి ఒక కాలు లేదని ఇద్దరు పిల్లలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతుంది మా ట్రస్ట్ మా ట్రస్ట్ ను ఆశ్రయించింది వెంటనే ఆమెజీవనోపాధికి దాతల సహకారంతో లక్ష అయిదు వేల రూపాయలు (105000)తో ఈరోజు టిఫిన్ హొటల్ ఏర్పాటు చేశామని దీని ద్వారా ఆమె కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనోపాధి పొందాలని కోరారు. ట్రస్ట్ గౌరవ సభ్యులు మండవ సుబ్బారావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరముల నుంచి సూర్య శ్రీ ట్రస్ట్ ఎంతో మంది పేదలకు జీవనోపాధికి పేద విద్యార్థులకు ఫీజులకు ఆర్థికంగా అండగా ఉందని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు. ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షహనాజ్. సినీ నటులు దన్నారపు మస్తానావు. దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# 25 వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేయండి

## మృతిని బాధిత కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన సాజిద్ ఖాన్



కామారెడ్డి జిల్లా (శుభోదయం న్యూస్):- లింగంపేట్ మండలం పోల్కంపేట్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు అయినా వాటర్ మెన్ దామ ఎల్లయ్య మృతిచేందారు. వీరు నిరుపేద కుటుంబం కావడంతో ఇంటి పెద్ద దిక్కు మృతిచేందడంతో అదే గ్రామానికి చెందిన యం డి సాజీత్ ఖాన్ ముందుకు వచ్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆదైర్య పడొద్దని, అండగా ఉంటానాని ఆ కుటుంబనికి బరోసనిచ్చి ఆర్థిక సహాయం కింద 2500-/ రూపాయిలు మృతిని భార్య కు అందచేశారు. ఈ కార్యక్రమం లో సాయిలు, శివయ్య, శ్రీశైలం, సిద్దయ్య నర్సింలు, రాజు,శ్రీకాంత్, కుమార్, చింటూ, హరిభూషన్, ఎల్లయ్య, తదితరులు,మరియు మృతిని బంధు మిత్రులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిలా

## నూతన గౌరవ న్యాయమూర్తి ని కలిసిన ఖని న్యాయవాదులు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా నూతన గౌరవ న్యాయమూర్తి శ్రీమతి సునీత ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో న్యాయవాది పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రాగిణి, పెద్దపల్లి బీజేపీ లీగల్ సెల్ పార్లమెంట్ కన్వీనర్ సీతకారీ చంద్రశేఖర్, న్యాయవాది పరిషత్ జిల్లా కమిటీ మెంబర్ లు అరె మధు, కడారి సురేష్ పటేల్, గుడికందుల భూమయ్య, కాదాసి శేఖర్, అశోక్, సాయి, తాని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ బాలికల రాష్ట్ర స్థాయి పోటీలు జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్) రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలికల రాష్ట్ర స్థాయి పోటీలు 02-05-2025 నుండి 04-05-2025 వరకు జగిత్యాల్ జిల్లాలో స్వామి వివేకానంద మినీ స్టేడియంలో జరుగును.ఈ సందర్భంగా జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల,బాలికల ఎంపిక పోటీలు 27-04-2025 ఆదివారం ఉదయం 09 గంటలకు గోదావరిఖని ప్రభుత్వ పీజీ అండ్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నారు, క్రీడాకారులు 01-01-2008 నుండి 31-12-2010 మధ్య జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు జిల్లా సాఫ్ట్ బాల్ కార్యదర్శి భాషబోయిన వాసు 8919885111 సంప్రదించగలరు.

## హైదరాబాదు లో భారత్ సమ్మిట్ - 2025 కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్






రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ శుక్రవారం రోజున హైదరాబాద్ లోని హెచ్ ఐ సి సి సదస్సు కేంద్రంలో జరుగుతున్న భారత్ సమ్మిట్ - 2025 కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సమ్మిట్ లో భాగంగా నిర్వహించిన "యూత్ అండ్ పాలిటిక్స్ అఫ్ టుమారో" అనే అంశంపై జరిగిన డెలిగేట్స్ సదస్సులో ఆయన పాల్గొని, యువత భవిష్యత్ రాజకీయాల్లో తీసుకోబోయే పాత్ర, వారి ఆశయాలు మరియు నాయకత్వంలో వారి పాత్రపై తన అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు కేవలం ఓటర్లుగా కాకుండా, శక్తివంతమైన నాయకులుగా ఎదగాలి. పారదర్శకత, సేవా దృక్పథం, నైతిక విలువలు ఆధారంగా రాజకీయాల్లోకి ప్రవేశించాల్సిన అవసరం ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి యువ నాయకులు, విద్యార్థులు మరియు పరిశోధకులు పాల్గొన్నారు

## డేట్ ఫోర్జరీతో తప్పు దోవ పట్టించి అక్రమ మైనింగ్ 1 జెసిబి, 5 టిప్పర్లు సీజ్ చేసిన అధికారులు



కోదాడ: (శుభోదయం న్యూస్) : న్యూస్: పర్మిషన్ లెటర్ పై డేట్ ఫోర్జరీ చేసి అధికారులను మస్కా కోట్టి దర్జాగా మట్టి విక్రయం చేస్తున్నట్లు సమాచారం మేరకు శుక్రవారం కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామ శివారులో సర్వేనెంబర్ 615 వెంకయ్య భూమిలో మట్టి పర్మిషన్ కు మైనింగ్ అధికారులు జనవరి 16 నుంచి ఫిబ్రవరి 4 వరకు పర్మిషన్ ఇవ్వగా అట్టి దానిని జనవరి 16 నుంచి జూన్ 4 వరకూ ఇచ్చినట్టు డేట్ ను ఫోర్జరీ చేసి వ్యాపారస్తులు దర్జాగా మట్టి దందా చేస్తున్నారని తెలుసుకున్న మైనింగ్ అధికారి ఏడి విజయరామరాజు తన సిబ్బందితో తనిఖీ చేయగా అసలు బాగోతం బయటపడడంతో 1జెసిబి, 5 టిప్పర్లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. వారి వెంట అసిస్టెంట్ డైరెక్టర్ వెంకన్న, ఆర్ఐ, పోలీసులు ఉన్నారు.

### కుంభమేళ తరహాలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ

### రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్)ఈ నెల 27 వ తేదిన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే 25 వసంతాల గులాబీ పండుగను విజయవంతం చేయాలని గులాబీ జెండాను గుండెకు హత్తుకుందామని ఊరు వాడా ఉప్పెనలా కదిలి ఓరుగల్లు మహా సభను విజయవంతం చేద్దామని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సభను విజయవంతం చేయాలని కోరారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24ఏళ్ల బిఆర్ఎస్ పార్టీ ప్రస్థానాన్ని రజతోత్సవ సభలో చర్చించడం జరుగుతుందని కనీవినీ ఎరుగని రీతిలో పండగ వాతావరణంలో కుంభమేళా తరహాలో కెసిఆర్ గారి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గం నుంచి ఐదు వేల మంది ఈ సభకు తరలి వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో బషీర్బాగ్లో రైతుల మృతికి నిరసనగా ఆనాడు డిప్యూటీ స్పీకర్ గా ఉన్న కెసిఆర్ గారు తన పదవికి రాజీనామా చేసి పార్టీ ని స్థాపించి 14 ఎళ్ల అలుపెరని పోరాటం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. పదేళ్ల కెసిఆర్ గారి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి నెంబర్ వన్ గా నిలిచింది అని ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి దక్కుతుందన్నారు. కెసిఆర్ గారి పాలనలో వృద్ధులకు 2000 పెన్షన్ కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని సస్యశామలం చేశారని రైతులకు 24 గంటలు ఉచితంగా కరెంటు సాగునీరు సకాలంలో ఎరువులు పెట్టుబడి సహాయం అందించిన మనసున్న మరాజు కేసీఆర్ అన్నారు. పదేళ్ల ప్రగతి ప్రస్థానం వెనక్కి పోయిందని తెలంగాణ ప్రజలు దిగాలు పడుతున్నారని అని కెసిఆర్ గారు మళ్లీ సీఎం కావాలని స తెలంగాణ ప్రజలంతా కోరుతున్నట్టు ఆయన తెలిపారు. రామగుండం నియోజకవర్గం నుంచి స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలి వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, గోపు అయులయ్య యాదవ్, బోడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, కలవచర్ల కృష్ణవేణి, బొడ్డుపల్లి శ్రీనివాస్, జనగామ కవితా సరోజిని, తోట వేణు,చెలకల పెల్లి శ్రీనివాస్, అచ్చ వేణు, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, అ?వునూరి వెంకటేష్, జక్కుల తిరుపతి, తిమోతి, కిరన్ జీ, బచ్చాల రాములు, కోడి రామకృష్ణ, కర్రీ ఓదేలు, రామరాజు తదితరులు పాల్గొన్నారు

# కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో...

### మోడల్ ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఏప్రిల్ -25: కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు. తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నమూనాను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్మించామని, మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం గురించి అవసరమైన సలహాలు మేస్త్రి లకు జిల్లా లోని నాక్ సెంటర్ ద్వారా పూర్తి స్థాయిలో శిక్షణ అందిస్తున్నామని అన్నారు.ఇందిరమ్మ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ గ్రామాలకు మొదటి విడతలు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ఆధారంగా తుది లబ్ధిదారులను ఎంపిక చేసి జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.మొదటి విడతలో సోంత జాగా ఉండి సొంత ఇల్లు లేని అత్యంత నిరుపేదలకు, కుటుంబానికి ఒక ఇల్లు మాత్రమే మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇంటి నిర్మాణంలో కూడా ప్రతి దశలో లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక , ఇతర సామాగ్రి ఎక్కడా లోటు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. మండలాలో ఎంపిక చేసిన పైలట్ గ్రామాలలో గ్రౌండింగ్ పూర్తి చేసి బేస్మెంట్ వరకు నిర్మించిన లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయం కూడా అందిందని అన్నారు. ఇప్పటి వరకు పెద్దపల్లి జిల్లాలో 168 లబ్ధి దారులు బేసిమెంట్ నిర్మాణం చేసిన లబ్ధి దారులను ప్రతిపాదించగా ప్రభుత్వం నుండి 100 మంది లబ్ధి దారులకు ఒక్కరికీ 1 లక్ష రూపాయల చొప్పున జిల్లాకు 1 కోటి రూపాయలు విడుదల అయ్యాయని, మిగతా లబ్ధి దారులు పనులు ప్రారంభించాలని తెలిపారు.ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ప్రజలు ప్రభుత్వం అందించే 5 లక్షల రూపాయలలో నాణ్యమైన ఇంటి నిర్మాణం చేసుకోవాలని, పేదలు ఇంటి నిర్మాణాన్ని కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ, 10 సంవత్సరాల గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్ల అందించాలని లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని , ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కట్టించామని . ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని తెలిపారు.పేదలకు 4 విడత లలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు , ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారుఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 20 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల అభివృద్ధికి కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి.గంగయ్య,ప్రాజెక్ట్ డైరెక్టర్ హౌసింగ్ రాజేశ్వర్, తహసీల్దార్, ఎంపీడీఓ., ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కుల పై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన

### పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్( శుభోదయం న్యూస్) ఏప్రిల్-25: కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష. అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ..గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ వల్ల ఇబ్బంది పడని రైతు ఎవరూ లేరని అన్నారు. 15 నెలల నుంచి క్షుణ్ణంగా అధ్యయనం చేసి పేద ప్రజలకు న్యాయం



జరిగేలా భూ భారతి చట్టం ప్రవేశ పెట్టారని అన్నారు.భూ భారతి ట్టం ప్రవేశం పెట్టడమే కాకుండా అధికారులను గ్రామాలకు పంపి భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. పెద్దపెల్లి నియోజకవర్గం లో రైతులు పండించిన సన్న ధాన్యం నేడు మంచిర్యాల ,ఆసిఫాబాద్ ,సిరిసిల్ల జిల్లాలకు కూడా తరలిస్తున్నామని అన్నారు. యాసంగి సీజన్ లో కూడా ప్రభుత్వం క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య , తహసిల్దార్ జగదీశ్వర్ , రైతులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడవసారి గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మన్నం రమణయ్య



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కంబాలదిన్నె గ్రామ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మన్నం రమణయ్య ప్రధాన కార్యదర్శిగా మల్లెల శ్రీనివాసులు పార్టీ ఉపాధ్యక్షులుగా కమ్మ మాల్యాద్రి పార్టీ కార్యదర్శిగా తలపనేని మాలకొండయ్య తెలుగు యువత అధ్యక్షులుగా ఏలూరి మాధవరావు గ్రామతెలుగు రైతు అధ్యక్షులుగా తానికొండ లక్ష్మీనారాయణ మహిళా అధ్యక్షురాలుగా సురా గోవిందమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, అడుసుమల్లి ప్రభాకర్, చుంచు కొండయ్య, కోటిరెడ్డి, అమీర్ బాబు, గోళ్ళ భాస్కరు, కొండా వెంకటనారాయణ ,గొల్ల వీరబాబు, ఏలూరి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీటీసీగా అవార్డు అందుకున్న ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్




పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవములు సందర్భంగా.జిల్లా ఉత్తమ ఎంపీటీసీ గా జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈరోజు ఒంగోలు లో ని మల్లయ్య లింగం భవన్ లో జరిగిన పంచాయతీరాజ్ వేడుకల్లో పంచాయతీరాజ్ వ్యవస్థాపన జాతీయ ప్రధాన కార్యదర్శి వీరభద్ర చారి చేతులమీదుగా ఉత్తమ ఎంపీటీసీ గా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో అవార్డు కు ఎంపికైన జిల్లా లోని వివిధ మండలాలకు చెందిన ఎంపీపీ లు జేపీటీసీ లు , ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని సచివాలయం - మూడులో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని యర్రగొండపాలెం



నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... మహిళలు తమ స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మహిళల అభివృద్ధి కి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, శిక్షణ అనంతరం వారికి ఉచిత కుట్టు మిషన్ అందించడం జరుగుతుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. మహిళలు అందరూ ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ శిక్షణ సిబ్బంది, అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సామాన్యుడి బిడ్డ..
## అసమాన ప్రతిభ - మార్కులలో మెరిస
## స్టేట్ ర్యాంకు సాధించిన తుమ్మకోట విద్యార్థిని సమీర



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అంటే అందరూ తక్కువగా అంచనా వేస్తారు. కానీ ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని, ఆత్మవిశ్వాసంతో విజయతీరాలకు చేరవచ్చని నిరూపించింది జడ్పీ పాఠశాల విద్యార్థిని షేక్ సమీర. ఇటీవల ప్రకటించిన ఏపీ ఎస్ ఎస్ సీ ఫలితాల్లో 596 మార్కులతో ప్రభుత్వ పాఠశాలల కేటగిరిలో మండలంలోని తుమ్మకోట గ్రామానికి చెందిన షేక్ సమీర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచింది. తండ్రి మోటార్ రీవైన్డింగ్ మెకానిక్ గా జీవనం సాగించే సామాన్య కుటుంబంలో షేక్ జానీ బిడ్డయైన సమీర మాచర్ల లోని జడ్పీ బాలికల పాఠశాల లో చదువుతూ హాల్ టికెట్ నం. 2515111378 తో పదో తరగతి పరీక్షలు రాసింది. తన అసమాన ప్రతిభతో పరీక్ష ఫలితాల్లో మొత్తం 600 గాను 596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకులో నిలిచి అబ్బురపరిచింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ లెక్కలు,



సైన్సు, సోషల్, ఫస్ట్ లాంగ్వేజ్ లలో నూటికి నూరు శాతం మార్కులతో పాటు సెకండ్ లాంగ్వేజ్ లో 99, మూడో లాంగ్వేజ్ లో 97 మార్కులతో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని సమీర పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని ఇటీవలే అందుకుంది. మంచి ఉత్తీర్ణతతో పాటు పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన సమీర ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం మన్ననలు పొందింది. మంచి మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించి తమ గ్రామానికి వన్నెతెచ్చిన విద్యార్థిని సమీరాను తుమ్మకోట గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా సమీర మాట్లాడుతూ తన భవిష్యత్తు లక్ష్యం మాత్రం సివిల్స్ రాసి ఐఏఎస్ అవ్వాలనే అభిలాషను వ్యక్తపరిచింది.

## అగ్నిప్రమాద బాధితునికి టీడీపీ నేతల ఆపన్నహస్తం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): స్థానిక రేగుల మాన్యంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకున్న విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ప్రమాద ఘటనలో పూరి గుడిసె దగ్ధమై నిరాశ్రయుడైన బాధితునికి స్థానిక టీడీపీ నేతలు ఆపన్నహస్తం అందించి ఆదుకున్నారు. రేగుల మాన్యం లో నివాసం ఉంటూ ఇంటి నిర్మాణానికి ఉపయోగించే సిమెంట్ వరలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్న చలంచర్ల శ్రీను పూరి గుడిసె శుక్రవారం ఉదయం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో చెలరేగిన మంటల్లో పూర్తిగా దగ్ధమైంది. అగ్ని ప్రమాదంలో వరలు కాలి పోవటంతో దాదాపు రూ.80 వేల ఆర్థిక నష్టం జరిగి కుటుంబం నిరాశ్రయులైంది. ప్రమాద సమాచారంతో టీడీపీ నేతలు తక్షణం స్పందించి బాధిత కుంటుంబానికి అండగా నిలిచారు. సంఘటనా స్థలికి వెళ్లిన టీడీపీ నేతలు బాధితుడికి నిత్యావసర సరుకులతో పాటు రూ. 5000 నగదు ఆర్థిక సహాయం గా అందించి మానవత్వం చాటుకున్నారు. బాధితుని పరామర్శించిన టీడీపీ నేతలు పునరావాసానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు . కార్యక్రమంలో టీడీపీ నేతలు గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, నారాయణపురం శ్రీనివాసరావు, మారాసు శ్రీను, బాలస్వామి,హనుమంతు, గోపయ్య, రాయపు రెడ్డి వీఆర్వోలు నాసరరెడ్డి, విఘ్నేష్ పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల పట్టణంలో ముస్లీం సోదరులు నిరసన



పిడుగురాళ్ల, టౌన్ రిపోర్టర్ - శీనివాసరావు (శుభోదయం న్యూస్): పిడుగురాళ్ల పట్టణంలోని జానపాడు రోడ్డు నూర్ మసీద్ ప్రాంత సోదరులు శుక్రవారం రోజున నమాజ్ ముగించుకొని మసీద్ ఎదురుగా ప్రధాన రహదారి మీదకు వచ్చి, కాశ్మీర్ లో పాకిస్తాన్ ఉగ్రవాదులు నరమేధానికి బలైన భారత పౌరులను స్మరించుకుంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కోరుకుంటూ, పాకిస్తాన్ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా, ముస్లిం సోదరులు కలిసి, రోడ్డు మీదకు వచ్చి , హిందూ ముస్లిం భాయ్ భాయ్ అంటూ నినాదాలు చేస్తూ, నరమేధాని సృష్టించిన ఉగ్రవాదులను భారత భారత ప్రభుత్వం తక్షణమే చంపి, భారత గడ్డమీద ఉగ్రవాదం అనే పేరు వినపడకుండా చేయాలని, పిడుగురాళ్ల నూరుమసీద్ ఇమామ్ ముఫ్తీ అబ్దుల్ సలాం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో శుక్రవారం నమాజ్ ముగించుకొని నూర్ మసీదు ప్రాంత ముస్లిం సోదరులు అందరూ కలిసి పాల్గొన్నారు,

## ప్రయివేట్ పాఠశాలలో 25% ఫ్రీసీట్లు కేటాయింపు.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల మండలంలోని అనే ప్రైవేటు పాఠశాలలో 12 (1)() క్రింద 25% ఫ్రీ సీట్లు కేటాయించినట్లు నంద్యాల మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం నాయక్ తెలియజేశారు.నంద్యాల మండలంలోని అన్ని ప్రయివేట్ ప్రాథమిక పాఠశాలల కరెస్పాండెన్స్ మరియు ప్రధానోపాధ్యాయులకు తెలియ జేయడం ఏమనగా 12 (1)() క్రింద 25% ప్రయివేట్ పాఠశాలలో ఫ్రీ సీట్లకు సయింధించి నంద్యాల మండలంలోని 110 పాఠశాలలు విద్యాసంవత్సరం 2025-2026 సి.ఎస్.ఈ వెబ్సైట్ నందు మీ పాఠశాలలను వెంటనే రిజిస్టర్ చేసుకోవలెనని ఏపీసీ సమగ్ర అధికారి వారు ఉత్తర్వులు జారీచేశారు అని ఎంఈఓ తెలిపారు. కాబట్టి మండలంలోని అన్నీ ప్రైవేట్ పాఠశాలలు ఒకటవ తరగతి ప్రవేశంకు మీరందరూ సి.ఎస్.ఐ వెబ్సైటు నందు మీ పాఠశాలలను రిజిస్టర్ చేసుకోవలెనని తెలియ జేశారు.

## సింగన్నగూడెంలోని పురాతన శివాలయం పునఃనిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేసిన 'ఆళ్ళ' దంపతులు



గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ (శుభోదయం:న్యూస్)సింగన్నగూడెం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావుకృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, రంగన్నగూడెం శివారు సింగన్నగూడెం గ్రామంలో 300 సంవత్సరాల క్రితం శ్రీ గంగాపార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామివార్ల దేవస్థానం (శివాలయం) ఆనాటి జమిందార్లు నిర్మించటం జరిగింది. ఈ దేవాలయం ప్రస్తుతం వీరవల్లి-వట్టిగుడిపాడు ఆర్ %ఌ% బి రోడ్డు పక్కన శిధిలావస్థలో పల్లపుభూమిలో ఉన్న నేపథ్యంలో సింగన్నగూడెం గ్రామస్థులు రాజకీయాలకు అతీతంగా పునఃనిర్మాణ కమిటీని ఏర్పాటు చేసుకుని దానిని అభివృద్ధి చేయటానికి ఒక సంవత్సరం క్రితం ప్రారంభించి విశేషంగా కృషి చేస్తున్నారు. ఈరోజు ఉదయం రంగన్నగూడెం గ్రామ ప్రముఖులు,



నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, మాజీ సర్పంచ్ మణికృష్ణ దంపతులు దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకుని అనంతరం లక్ష రూపాయల విరాళాన్ని పునఃనిర్మాణ కమిటీ అధ్యక్షులు కొట్టే రాజకోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, రంగన్నగూడెం నీటి సంఘం ఉపాధ్యక్షులు బత్తుల సాంబశివరావు ల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాణ కమిటీ సభ్యులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుతో మాట్లాడుతూ 300 సం.ల క్రితం నిర్మించిన ఈ శివాలయానికి అప్పటి జమిందార్లు 60 సెంట్ల స్థలాన్ని అర్చకులకు య.13.00 ల వ్యవసాయ భూమిని దానంగా ఇచ్చారని, ప్రస్తుతం ఈ దేవాలయాన్ని శ్రీశైలం దేవస్థానం స్థపతిద్వారా పునః నిర్మాణానికి శాస్త్రోక్తంగా ప్లాను ఆమోదించి రు.54 లక్షల ఎస్టిమేట్ తో పనులు మొదలు పెట్టామని ఇప్పటివరకు 40 శాతం మాత్రమే నిర్మాణం పనులు పూర్తయ్యాయని ఈ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు, దాతలు చాలావరకు సహకారం అందిస్తున్నారని, ఇంకా ఈ నిర్మాణం పూర్తవటానికి దాతలు, పారిశ్రామికవేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు బత్తుల రామమోహనరావు, పర్వతనేని రాజబాబు, పల్లగాని వీరాంజనేయులు, కసుకుర్తి అర్జునరావు, గాలి రాకడరాజు, మరీదు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కష్టంలో గురువులు తల్లిదండ్రులదే కీలక పాత్ర..!



గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ సురేష్ (శుభోదయం:న్యూస్)గన్నవరం పట్టణంలోని ఎస్సీ కాలనీ లో గల అంబేద్కర్ భవన్ నందు శుక్రవారం సాయంత్రం పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు దళిత నాయకులు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హైకోర్టు న్యాయవాది తోమాంద్రు విజయ సారధి మరియు మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి విక్టర్ బాబు ల సౌజన్యంతో ప్రతిభావంతులకు సత్కారం నిర్వహించారు. గ్రామానికి చెందిన తిరివీధి ప్రజ్వల్ 600 మార్కులకు



గాను 577 మరియు కీర్తన 554 మార్కులు,తిరివీధి శశిధర్ 533 మార్కులు,తిరివీధి లహరి 528, తిరివీధి సంజన 510 మార్కులు సాధించి పేద కుటుంబల్లో మెరిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య మాట్లాడుతూ పదోవ తరగతి ఫలితాలు ప్రతి విద్యార్థి జీవితానికి తొలి మెట్టు అని వారి ప్రతిభకు ఈ ఫలితాలు మధుర జ్ఞాపకం అన్నారు.అనంతరం విద్యార్థుల కు ఆమె శాలువాతో సంత్కరించారు.అనంతరం విక్టర్ బాబు మరియు విజయ సారధి లు మాట్లాడుతూ విద్యార్థి కష్టంలో గురువు తల్లిదండ్రుల పాత్ర కీలకంగా ఉంటుంది అని వారి కృషితోనే మనం గొప్ప స్థాయికి ఎదుగుతామని అన్నారు.ఈ కార్యక్రమం లో నిడమర్తి నాగేశ్వరరావు, గన్నవరం యం ఈ యఫ్ అధ్యక్షులు దేవరపల్లి యేసు బాబు, రాబర్ట్ జాన్సన్,వల్లూరి చక్రవర్తి, బేడ బుడగ జంగం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వనం నాగేశ్వరావు,లాం కోటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి అండగా ఉందాం..!



గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జి సురేష్ శుభోదయం)(జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్ర రాక్షసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం,స్వర్గస్తులైన వారి ఆత్మ శాంతించాలని,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ భగవంతుణ్ణి ప్రార్ధిస్తున్నాం.ఈ సంఘటన పై కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి భారతీయులుగా అండగా నిలుద్దాంఅదే సమయంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాల మేరకు ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ ప్రభుత్వానికి కుల మతాలకు అతీతంగా మనమందరం అండగా నిలవాలి అని ఏపి మాదిగ ఉద్యోగుల సంఘం పిలుపునిస్తుంది.అలాగే అన్ని జిల్లాల వ్యాప్తంగా గ్రామ, మండల, నియోజకవర్గల పరిధిలో ఎం.ఈ.ఎఫ్ నేతృత్వంలో క్యాండిల్ ర్యాలీలు నిర్వహించి దేశం పట్ల మనకున్నా నిబద్ధతను తెలియజేస్తూ మన ఐక్యతను చాటుకుందాం అని విజ్ఞప్తి చేస్తున్నాం.దేవరపల్లి విక్టర్ బాబురాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాదిగ ఉద్యోగుల సంఘం - ఏపి

## కలిసికట్టుగా పనిచేద్దాం



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని తహసిల్దార్ మేరీ కనకం అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కు అభినందనలు తెలిపేందుకు శుక్రవారం కార్యాలయానికి వచ్చిన ప్రజాప్రతినిధులతో సమావేశమైన ఆమె మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల నేతలను గౌరవిస్తానని, వారితో సత్సంబంధాలు కలిగి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని పనిస్తానన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ను మాజీ ప్రజాప్రతినిధులు శాలువా కప్పి సత్కరించగా ఆమె వారికి కృతజ్ఞతలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో ప్రజా ప్రతినిధులు ఆదూరి ఇన్నారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ అల్లం ప్రతాపరెడ్డి, గంజి బాలరెడ్డి తదితరులున్నారు.

## పోలీసులు మన దేశానికి వెన్నెముక లాంటి వారు: మానసిక వైద్యురాలు డాక్టర్ ఓంకారం సింధుజ.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): స్థానిక బొమ్మల సత్రం పరిధిలోని నంద్యాల ఎస్పీ ఆఫీస్ నందు శాంతిరం మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్ మానసిక వైద్యురాలు డాక్టర్ ఓంకారం సింధుజ రక్షకబటులు (పోలీసులు) మన దేశానికి వెన్నెముక లాంటి వారు అని, వృత్తి రీత్యా 24 గంటలు కష్టపడుతుంటారని కొనియాడారు.అలాగే వారికి ఆల్కహాల్ తీసుకోవడం వల్ల జరిగే నష్టాల గురించి మరియు ఆల్కహాల్ సేవించే వారి ఆరోగ్య స్థితిగతుల గురించి తెలియజేశారు. అలాగే పోలీసు వృత్తిలో మానసిక ఒత్తిడి ఎలా అధిగమించాలి అని పోలీసు వారికి కొన్ని చిన్న చిన్న చిట్కాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు జిల్లా అడిషనల్ ఎస్పి చంద్రబాబు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలు చింతల కొర్రపోలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు జిల్లా మలేరియా అధికారి నరెడ్ల మధుసూదన్ రావు ఆదేశాల మేరకు ప్రపంచ మలేరియా దినోత్సవం సమావేశం ర్యాలీ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎం యగ్నిక్ డాక్టర్ లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ చలి జ్వరము వణుకుతో అడ అనాఫిలస్ దోమ కుట్టడం ద్వారా వ్యాపించును అన్నారు. . ఫ్రైడే డ్రై డే లో భాగంగా నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. తద్వారా వ్యాపించు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా ఫైలేరియా మెదడువాపు వ్యాధులను నివారించవచ్చునని అన్నారు. మలేరియా నివారణకు అవగాహనే మందు అని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాగ్నేక్ డాక్టర్ లక్ష్మీనారాయణ సబ్ యూనిట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్ బాబు మలేరియా సూపర్వైజర్ కందుల ఇజ్రాయే ల్ మంత్రు నాయక్ గౌస్ మోహిద్దీన్ సిహెచ్ఓ లు పీహెచ్ఎన్ సూర్య కుమారి పద్మావతి మస్తాన్ బి హెచ్.వీలు ఆరోగ్య కార్యకర్తలు ఏ భరత్ జంకె వెంకటేశ్వర్ రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## మాత అన్నపూర్ణేశ్వరి దేవి కాశి నాయన ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం



దోర్నాల మండలం రిపోర్టర్ ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం వై చెర్లోపల్లి మోట్ల మల్లికార్జునపురం నందు మాత అన్నపూర్ణేశ్వరి దేవి కాశి నాయన ఆశ్రమం నందు నిత్యం అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది. శ్రీశైలం వెళ్లే యాత్రికులకు భక్తులకు గుంటూరు విజయవాడ నుండి కర్నూల్ కర్ణాటక ప్రాంతాలకు వెళ్లే భక్తుల కొరకు నిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దాతల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది. దాతలు ముందుకు వచ్చి ధన రూపేనా చెక్కు రూపేనా సహాయ సహకార%శీ% అందించాలని మాత అన్నపూర్ణేశ్వరి దేవి కాశి నాయన ఆశ్రమం కమిటీ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ కమిటీ మెంబర్లు శుక్రవారం తెలిపారు.

## తెలుగు బాప్టిస్ట్ నూతన మందిర ప్రతిష్ఠ మహోత్సవం



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ): ప్రకాశం జిల్లా పెద్దదోర్నాల మండలం శుక్రవారం 25 ఏప్రిల్ 2025 న దోర్నాల మండలం, ఐనముక్కలలో నూతనంగా ప్రారంభిస్తున్న ఐనముక్కల తెలుగు బాపిస్ట్ మందిర ప్రతిష్ట ఆరాధన మహోత్సవములో పాల్గొన్న ఎలకపాటి సామెల్ బాబు గారు (మంగళగిరి), జె. జాన్ బాబు గారు,(మర్కాపురం తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ ప్రసిడెంట్), పి.ఎపప్రరావు గారు,యం. కృపాకర్(ఫాస్టర్), అలాగే ముఖ్య అతిథిగా పాల్గొన్న దోర్నాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఘంటా వెంకటరమణారెడ్డి గారు, మండల వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య గారు మరియు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## పెహల్ గమ్ మృతులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన



శుభోదయం న్యూస్ : జీలుగుమిల్లిదేశం మొత్తాన్ని కంటతడి పెట్టించిన జమ్మూ కాశ్మీర్ పెహల్గామ్ లో ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపం వ్యక్తం చేస్తూ మండల కేంద్రం జీలుగుమిల్లి రామన్నపాలెం దాసు సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులు ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా దాసు సేవా సంఘం నాయకులు పాముల వరప్రసాద్, నేలటూరి సత్యం మాస్టారు మాట్లాడుతూ పెహల్గామ్ లో అతి దారుణంగా, అన్యాయంగా పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. భారతదేశ శాంతి సహనాలకు మారుపేరు అని అన్నారు. ఇలాంటి పిరికిపందల చర్యలకు దేశం భయపడదని అన్నారు. ఇంత దారుణానికి ఒడికట్టిన ఉగ్ర మూకలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఉర్ల బాబి, గద్దం పండు, జెట్టి సత్యనారాయణ, బట్టు కృష్ణ, పాముల లక్ష్మి, కళ్యాణి, నరసింహారావు పోలుకొండ, వీర్నాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు

## మలేరియా దినోత్సవం పై తుగ్గలి లో ర్యాలీ....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రమైన తుగ్గలిలో శనివారము ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమణ, పీహెచ్ఎం సరస్వతి మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దోమలకోట నుండి తప్పించుకోవడానికి ప్రతి ఒక్కరూ దోమతెరలను వాడాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఆరిశుద్ధ్య పనులను చేపట్టాలన్నారు. దోమల పెరగకుండా నీటిని నిల్వ ఉంచుకోకూడదు అన్నారు. అదేవిధంగా ఇంటిని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మహేశ్వరి, ఆరోగ్య కార్యదర్శి మహాలక్ష్మి, ల్యాబ్టెక్నీషియల్ మౌలాలి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగుబంధం ఉంది



సిద్దిపేట: తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్ రావు తెలిపారు. ఈ పాదయాత్ర రేపటి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతుందని, నాడు సిద్దిపేట నుంచే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తు చేశారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుండి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత పాదయాత్ర చేపట్టారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అమర వీరుల కు నివాళ్లు అర్పించి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. కాశ్మీర్ పెహల్గంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. చాలా పార్టీలు పుడుతుంటాయి పోతుంటాయి కానీ బిఆర్ఎస్ పార్టీ లక్ష్యాన్ని ముద్దాడిందని ప్రశంసించారు. కెసిఆర్ అనే ఒక గొంతే కోట్ల గొంతుకలను ఏకం చేసిందని హరీష్ రావు కొనియాడారు. 14 ఏళ్ల ఉద్యమం, 10 ఏళ్ల ప్రభుత్వం ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం. ఏ పాత్ర అయినా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షంగా ఉందని తెలియజేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి అనాడు రామదండు కదిలిందని, నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందన్నారు. 1969లో చాలామంది అమరులయ్యారు. ఎంతోమంది విద్యార్థులు మరణించారని గుర్తు చేశారు. కెసిఆర్ నాయకత్వంలో అంబేద్కర్, గాంధీల మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బోధించు, సమీకరించు, పోరాడు అని అన్నారన్నారు. అదే పద్ధతిలో కెసిఆర్, ప్రొఫెసర్ జయశంకర్ ప్రజలందరికీ తెలంగాణ ఎందుకు అవసరమో బోధించారని, సమైక్యవాదులు, ఢిల్లీ పెద్దలపై పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్నామని హరీష్ రావు ప్రశంసించారు.

## ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్ కన్నుమూత




బెంగళూరు,: ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్ (84) కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. కస్తూరి రంగన్ గతంలో జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. ఈయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరిరంగన్. కేరళ ఎర్నాకులంలో కస్తూరిరంగన్ జన్మించారు. ఈయనది విద్యావంతుల కుటుంబం. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. ఖగోళ శాస్త్రం, స్పేస్ సైన్స్ మీద 240 పేజీల థియరీని సమర్పించారాయన. 1994 నుంచి 2003 దాకా.. తొమ్మిదేళ్లపాటు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కి ఆయన చైర్మన్‌గా పని చేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు. మోదీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి కస్తూరి రంగన్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. కేంద్ర ప్రభుత్వం ఆయన్ని పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్‌తో సత్కరించింది. మొత్తం 27 యూనివర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్‌లు అందుకున్నారాయన. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చిప్పుడు ఇస్రో చైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. రంగన్ భార్య 1991లో కన్నుమూశారు. ని

# పహల్గాం ఘటన..

## పేలుడులో కశ్మీరీ ఉగ్రవాదుల నివాసాలు ధ్వంసం!



పహల్గాం దాడిలో పాల్గొన్న ఇద్దరు కశ్మీరీ ఉగ్రవాదుల నివాసాలు పేలుళ్లలో దెబ్బతిన్నాయి. అసిఫ్ షేక్ , అదిల్ హుస్సేన్ తోకర్‌ల ఇళ్లను భద్రతా బలగాలు గురువారం తఖీలు చేస్తుండగా ఇది చోటు చేసుకుంది. బలగాలను లక్ష్యంగా చేసుకునే వాళ్లు పేలుడు పదార్థాలు అమర్చి ఉంటారా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. మంగళవారం మధ్యాహ్నం పహల్గాం బైసరన్ లోయలో జరిగిన మారణకాండలో 26 మంది టూరిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. ఈ దాడిలో ఈ ఇద్దరు కశ్మీరీలు పాల్గొన్నట్లు సైన్యం ధృవీకరించుకుంది. దాడి తర్వాత ఈ ఇద్దరితో పాటు ఉగ్రవాదులంతా పిర్‌పంజల్ పర్వతాల్లో దాక్కొని ఉండొచ్చని భద్రతా బలగాలు భావించి గాలింపు చేపట్టాయి. డ్రోన్‌లు, భద్రతా బలగాల కూంబింగ్‌తో ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నాయి. అదిల్ హుస్సేన్ తోకర్ స్వస్థలం అనంత్‌నాగ్ కాగా, అసిఫ్ షేక్ ది ట్రాల్. గురువారం ఈ ఇద్దరి నివాసాలను భద్రతా బలగాలు తనిఖీలు చేపట్టాయి. ఆ సమయంలో ఐఈడీ పేలుడు పదార్థాలు యాక్టివేట్ ఉండడం గమనించి బయటకు వచ్చాయి. ఈ క్రమంలో పేలుడు సంభవించి నివాసాలు పేలిపోయాయి. తొలుత ఆర్మీనే వీటిని పేల్చినట్లు కథనాలు వచ్చినప్పటికీ.. ఆ తర్వాత అధికారులు ఈ అంశంపై స్పష్టత ఇచ్చారు. అలాగే.. బుల్డోజర్‌తో నివాసాలను కూల్చిన కథనాల్లోనూ వాస్తవం లేదని తెలిపారు. అనంత్ నాగ్ పోలీసులు ఈ ఇద్దరితో పాటు మరో ఇద్దరు పాక్ టెర్రరిస్టులపై రూ.20 లక్షల రివార్డు సైతం ప్రకటించారు. గురువారం రాత్రి ఈ ఇద్దరి ఇళ్లను ఐఈడీతో భద్రతా బలగాలు ధ్వంసం చేశారు. 2018లో పాక్‌కు వెళ్లిన ఈ ఇద్దరూ.. లష్కరే తాయిబా ఉగ్ర సంస్థలో చేరి శిక్షణ తీసుకున్నారు. ఈ ఇద్దరూ ఈ మధ్యే మరో నలుగురితో కలిసి కశ్మీర్‌లోకి చొరబడినట్లు భద్రతా బలగాలు భావిస్తున్నాయి. అదిల్ హుస్సేన్ తోకర్‌కు ఇద్దరు సోదరులు. అనంత్ నాగ్‌లో కొంత భూమి ఉంది ఈ కుటుంబానికి. అసిఫ్ కుటుంబానికి సంబంధించిన వివరాలు పెద్దగా తెలియరాలేదు. పహల్గాం దాడి తర్వాత ఈ ఇద్దరి కుటుంబాలను భద్రతా బలగాలు రహస్య ప్రాంతానికి తరలించి విచారణ జరుపుతున్నట్లు అక్కడి మీడియా సంస్థలు కథనాలు ఇస్తున్నాయి.

## సోనియా, రాహుల్‌గాంధీలకు నోటీసుల జారీకి నిరాకరణ



న్యూఢిల్లీ : నేషనల్ హెరాల్డ్‌కి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియా, రాహుల్‌గాంధీలకు నోటీసులు జారీ చేసేందుకు ఢిల్లీకోర్టు శుక్రవారం నిరాకరించింది. కొత్త చట్టంలోని నిబంధనల ప్రకారం.. నిందితుల వాదనలు వినకుండా ఫిర్యాదు (చార్జిషీట్‌కు సమానమైన ఈడి )ని పరిగణనలోకి తీసుకోలేమని ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగే పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలకు నోటీసులివ్వాలంటూ ఈడి దాఖలు చేసిన పిటిషన్‌పై నేడు విచారణ చేపట్టిన న్యాయమూర్తి.. అటువంటి ఉత్తర్వులు జారీ చేయలేమని అన్నారు. చార్జిషీట్లో కొన్ని పత్రాలు లేవని, ఆ పత్రాలను దాఖలు చేయాలని ఈడిని ఆదేశించారు. ఆ తర్వాత నోటీసులు జారీ చేసే అంశాన్ని నిర్ణయిస్తామని పేర్కొన్నారు. తదుపరి విచారణను మే 2వ తేదీకి వాయిదా వేశారు.

# శాంతిస్థాపనే లక్ష్యంగా సిమ్లా ఒప్పందం



పహల్గాంలో హేయమైన ఉగ్రదాడి తర్వాత సింధూ నదీజలాల ఒప్పందం అమలును నిలిపివేస్తున్నట్లు భారత్ ప్రకటించాక అందుకు ప్రతీకార నిర్ణయంగా పాకిస్తాన్ రెచ్చగొట్టే నిర్ణయం తీసుకుంది. ఇరు దేశాల మధ్య సమస్యల పరిష్కారంలో మూడో దేశం జోక్యం చేసుకోవద్దనే ప్రధాన అజెండాగా రూపుదిద్దుకున్న సిమ్లా ఒప్పందం నుంచి పక్కకు జరుగుతున్నట్లు పాక్ ప్రకటించింది. దీంతో దశాబ్దాలుగా రావణకాష్టంగా రగలిపోతున్న కశ్మీర్ అంశంలో ఇకపై అమెరికా వంటి సంపన్న దేశాలు పెద్దమనిషిలా దూరిపోయి అంశాన్ని మరింత జఠిలం చేసే ప్రమాదముందనే సంకేతాలు వినవస్తున్నాయి. ఈ నేపథ్యంలో అసలు సిమ్లా ఒప్పందంలో ఏమేం అంశాలు ఉన్నాయి?. వాటి ప్రాధాన్యత ఏమిటి? అనే చర్చ ఇప్పుడు మొదలైంది.

### 1972లో సాకారం..

తూర్పు పాకిస్తాన్ బంగ్లాదేశ్‌గా విమోచన పొందడంలో భారత ప్రమేయాన్ని తీవ్రంగా తప్పుబడుతూ భారత్‌పైకి పాకిస్తాన్ దాడికి తెగించడం తదనంతర పరిణామాలతో 1971 యుద్ధం జరిగింది. 1971లో భారత్, పాక్‌ల మధ్య యుద్ధం ముగిశాక శాంతిస్థాపనే లక్ష్యంగా ఒక ఒప్పందానికి ఇరుదేశాలు మొగ్గుచూపాయి. ఉద్రిక్త పరిస్థితులను తగ్గించుకుని, సాధారణ పరిస్థితులు నెలకొనడమే లక్ష్యంగా ఒక ఒప్పందానికి ఇరుదేశాలు పచ్చజెండా ఊపాయి. పొరుగుదేశ సరిహద్దు ప్రాంతాన్ని ఆక్రమిస్తూ నియంత్రణ రేఖను ఇష్టమొచ్చినట్లుఏకపక్షంగా మార్చకూడదనే కట్టుబాటుతో ఈ ఒప్పందం చేసుకున్నాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా పట్టణంలో 1972 జూలై రెండో తేదీన నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ, పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫి కర్ అలీ భుట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. యుద్ధం ముగిసిన వెంటనే శాంతిస్థాపనకు అత్యంత ప్రాధాన్యమిస్తూ ఇరుదేశాలు తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంగా ఈ ఒప్పందం పేరొందింది. ఇకపై పొరుగుదేశాలుగా పరస్పర సహకారం, సామరస్యంతో మెలుగుతామని ఆనాడు ఇరుదేశాలు ప్రతినబూనాయి.

### ఒప్పందంలో ఏమేం ఉన్నాయి?

భవిష్యత్తులో సరిహద్దుసహా మరే అంశంలోనైనా మనస్పర్థలు తలెత్తినా, వివాదాలు చెలరేగినా మూడో దేశానికి లేదా అంతర్జాతీయ సంఘంలో ఫిర్యాదుచేయకుండా రెండు దేశాలు మాత్రమే కూర్చుని మాట్లాడుకోవాలని సిమ్లా ఒప్పందంలో పేర్కొన్నారు. మూడో దేశం జోక్యాన్ని ఈ ఒప్పందం నివారిస్తోంది. 1971లో యుద్ధం సమయంలో సరిహద్దు దాటి ముందుకు చొచ్చుకురావడం, మరి కొన్ని చోట్ల భూభాగాన్ని కోల్పోవడం వంటి ఘటనలు జరిగాయి. ప్రస్తుతం తమ ఆధీనంలోని భూభాగాలను తమవిగా పేర్కొంటూ, యథాతథ స్థితిని కొనసాగించాలంటూ దానినే నియంత్రణ రేఖగా ఇరుదేశాలు అంగీకరించాయి. ఈ ని యంత్రణ రేఖను ఏకపక్షంగా మార్చడానికి వీలులేదు. యుద్ధం వేళ చాలా మంది పాకిస్తానీ సైనికులను భారత బలగాలు బంధించాయి. ఈ ఒప్పందంలో భాగంగా వారందరినీ విడిచిపెట్టారు. పాకిస్తాన్ సైతం బంగ్లాదేశ్ సాధించిన సార్వభౌమత్వాన్ని అధికారికంగా గుర్తించింది. బంగ్లాదేశ్‌తోనూ పర స్పర గౌరవం పాదుకొల్పడమే లక్ష్యంగా ఈ అంశాన్నీ సిమ్లా ఒప్పందంలో చేర్చారు. ఒప్పందం ప్రభావం ఎంత ? ఈ ఒప్పందం కారణంగా తదనంతరకాలంలో ఇరు దేశాల మధ్య పొరపొచ్చాలు వచ్చిన ప్రతిసారీ ఈ రెండు దేశాలే సమస్యలను పరిష్కరించుకున్నాయిగానీ మరే ఇతర దేశాన్ని మధ్యవర్తిగా ఆహ్వానించలేదు. చర్చలు రెండు దేశాల మధ్యే పరిమితం కావడంతో వేగంగా సంప్రతింపులు సాధ్యమయ్యాయి. మెరుగైన పరిష్కారం సాధ్యమైంది. కశ్మీర్‌లో నియంత్రణ రేఖనే వాస్తవ్యాదీన రేఖగా అప్పటి నుంచి కొనసాగింది. దీంతో ఆనాటి నుంచి ఎలాంటి సరిహద్దు ఆక్రమణ ఘటనలు జరగలేదు. ఇలా ఈ ఒప్పందం భూభాగాల వివాదాలను సమర్థవంతంగా పరిష్కరించింది. దౌత్యపరంగా సంబంధాల కొనసాగింపునకు ఈ ఒప్పందం సుసాధ్యం చేసింది. ఇరుదేశాల మధ్య విశ్వాసం పెంచే ప్రయత్నాలు ఈ ఒప్పందం కారణంగానే జరిగాయి. అయితే ఇరువైపులా కాల్పుల విరమణ ఒప్పందం వంటివి తరచూ ఉల్లంఘనకు గురవడం ఒక్కటే ఈ ఒప్పందం మనుగడకు సవాల్‌గా నిలిచింది. తాజాగా పాకిస్తాన్ ఈ ఒప్పందం నుంచి తప్పుకుంటే కశ్మీర్ అంశంపై పాక్ అనుకూల దేశాలు మధ్యవర్తులుగా బయల్దేరే ప్రమాదముంది. అప్పుడు కశ్మీర్ మా ఇద్దరికి మాత్రమే సంబంధించిన అంశం అనే భారత వాదన అంతర్జాతీయ వేదికలపై కాస్తంత బలహీనపడే అవకాశముందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# త్రుటిలో తప్పించుకున్నారు..



ఒకరు ప్లాన్ చేంజ్ చేసుకున్నారు.. మరొకరికి గుర్రపు స్వారీ దొరకలేదు.. ఇంకొందరైతే ఘటనకు కొద్దిసేపటి నుంచే అక్కడి నుంచి వెళ్లిపోయారు. పహల్గాం ఉగ్రదాడినుంచి త్రుటిలో తప్పించుకున్న పర్యాటకులు ఒక్కొక్కరిదీ ఒక్కో అనుభవం. దాడి భయానక పరిస్థితులను, క్షతగాత్రులకు సాయం చేయడానికి, సురక్షితంగా బయటపడేయడానికి తమ ప్రాణాలను పణంగా పెట్టిన స్థానికుల ప్రయత్నాలను వారు గుర్తు చేసుకున్నారు.

### భయంతో నిద్రపట్టలేదు..

'అక్కడికి వెళ్లడానికి.. బైసారన్ లోయకు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న సిటీ ట్యాక్స్ స్టాండ్ దగ్గర మేం ఉండగా గందరగోళం ప్రారంభమైంది. ప్రజలు కేకలు వేస్తూ పరుగులు తీస్తున్నారు. ఏం జరుగుతుందో మాకు అర్థం కాలేదు. ఆ తరువాత దాడి గురించి తెలిసింది. స్థానికుల సలహా మేరకు ఓ హెూటల్‌ను సంప్రదించడంతో వారు వాహనాన్ని పంపి మమ్మల్ని అక్కడినుంచి తీసుకెళ్లారు. మేం తిరిగి వెళ్తుండగా అంబులెన్సులు, మిలిటరీ వాహనాలు పరుగులు పెట్టడం కనిపించింది. నా ఎనిమిదేళ్ల కొడుకు చాలా భయపడ్డాడు. మాట్లాడలేకపోయాడు. ఆ భయం రాత్రంతా కొనసాగింది. నిద్రకూడా పట్టలేదు. వెంటనే ప్రయాణాన్ని కుదించుకుని తిరిగి వచ్చేశాం.'అని ఆ భయానకమైన రోజును గుర్తు చేసుకున్నారు పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీకి చెందిన చంచల్ డే. దాడి జరిగిన సమయంలో ఆయన కుటుంబంతో కలిసి కశ్మీర్ పర్యటనలో ఉన్నారు. "నేను మళ్లీ కశ్మీర్‌కు వెళ్లను. అక్కడికి వెళ్లాలన్న ఆలోచన వచ్చినా పునరాలోచిస్తాను. ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాల్సింది ప్రభుత్వం. నా ఆలోచన మాత్రం మా భద్రత గురించే'అని వారితో పాటు పర్యటనకు వెళ్లొచ్చిన డే మరదలు బసంతి తెలిపారు.

### ప్లాన్ మారి ప్రాణాలతో బయటపడ్డాం..

మహారాష్ట్రలోని అకోలాకు చెందిన విశాల్ సంగోకర్, అతని భార్య దాడి జరిగిన రోజే బైసారన్‌ను సందర్శించాలనుకున్నారు. అదృష్టవశాత్తు వారి ప్లాన్ ఒక రోజు ముందుకు మారింది. 22న దాడి జరగగా, 21న అంటే ఒక రోజు ముందుగానే బైసారన్‌లో పర్యటించారు. "ఒక రోజు ముందుగా వెళ్లడం మా అదృష్టం. లేకపోతే మేం కూడా బాధితుల్లో ఉండేవాళ్లం. మేం వెళ్లిన రోజు కూడా కొంత అసౌకర్యానికి గురయ్యాం. చుట్టుపక్కల ఎలాంటి సెక్యూరిటీ లేదు"అని పహల్గాం అనుభవాలు పంచుకున్నారు సంగోకర్. ప్రస్తుతం శ్రీనగర్‌లో ఉన్న వీరు త్వరలోనే అకోలాకు రానున్నారు.

### డ్రైవర్ తన ఇంట్లో ఆశ్రయం కల్పించారు..

ధారశివ్ జిల్లాకు చెందిన రెండు కుటుంబాలు కూడా ఏప్రిల్ 22న సంఘటనా స్థలానికి మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. "అప్పటిదాకా ప్రశాంతంగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఆకస్మిక దాడితో దిగ్భ్రాంతికి గురయ్యాం. 'ఏదో సమస్య ఉంది. వెంటనే ఇక్కడి నుంచి వెళ్లిపోదాం'అని స్థానికుడైన మా డ్రైవర్ మజీద్‌ఖాన్ చెప్పారు. మమ్మల్ని తీసుకెళ్లి వాళ్లింట్లో ఆశ్రయం కల్పించారు. మజీద్ మమ్మల్ని అప్రమత్తం చేయకుంటే పరిస్థితి మరోలా ఉండేది"అంటూ ఆనాటి వాతావరణాన్ని వారు గుర్తు చేసుకున్నారు.

### గుర్రం దొరక్క ప్రాణాలు దక్కాయి..

సాంగ్లీకి చెందిన సంతోష్ జగ్దాలే కుటుంబం ఊహించని ట్విస్ట్‌తో ప్రాణాపాయం నుంచి తప్పించుకుంది. దాడి జరిగిన రోజు ఉదయం వారు పహల్గాం వెళ్లాల్సి ఉంది. స్వారీ చేయడానికి గుర్రాలు దొరకలేదు. దీంతో బదులుగా సందర్శనకు మరొక ప్రదేశానికి వెళ్లారు. "మేం తిరిగి వచ్చేసరికి దాడి జరిగింది. ఎక్కడ చూసినా సైన్యమే. సంతోష్ జగ్దాలే అనే పేరున్న పుణేకి చెందిన మరో వ్యక్తి చనిపోయాడు. దీంతో మా బంధువుల్లో భయాందోళనలు పెరిగి ఫోన్స్ చేశారు. నేను బతికే ఉన్నానని నిర్ధారించుకుని నెమ్మదించారు'అని సంతోష్ వివరించారు.

### ప్రాణాలు కాపాడిన మటన్ రోగన్ జోష్...

కేరళలోని కొచ్చికి చెందిన 11 మంది సభ్యుల కుటుంబాన్ని మటన్ రోగన్ జోష్ ప్రాణాలతో బయటపడేసింది. వారి కుటుంబం ఏప్రిల్ 19న కశ్మీర్ చేరుకుంది. గుల్మార్గ్, సోన్మార్గ్ అందాలను ఆస్వాదిస్తూ రెండు రోజులు గడిపారు. బిజీ షెడ్యూల్ కారణంగా రెండు రోజుల పాటు మధ్యాహ్న భోజనం చేయలేదు. దీంతో.. బైసారన్ మైదానానికి వెళ్లడానికి ముందు ఏదైనా తినాలనుకున్నారు. ఆ రోజు ఉదయం కొంచెం ఆలస్యంగా బయలుదేరారు. రెండు రోజులుగా ఏం తినకపోవడంతో, కేవలం 15 నిమిషాల దూరంలో ఉన్న బైసారన్ చేరుకునే ముందు ఏదైనా తిందామని రోడ్డు పక్కన ఫుడ్‌స్టాల్ దగ్గర ఆగారు. మటన్ రోగన్ జోష్ ఉప్పగా ఉండటంతో తాజాగా చేయమని రెస్టారెంట్ సిబ్బందిని అడిగారు. తిని, బైసారన్‌కు తిరిగి ప్రయాణాన్ని ప్రారంభించేపట్టికి గంట ఆలస్యమైంది. బైసారన్ రెండు కిలోమీటర్ల దూరంలో ఉండగా గందరగోళం నెలకొంది. గుర్రాలు, ట్యాక్సీలు కిందకు వస్తున్నాయి. ప్రజలు కేకలు వేస్తున్నారు. స్థానిక భాష తెలియకపోవడంతో ముందుకు వెళ్దాం అనుకున్నారు. డ్రైవర్ స్థానికుడు కావడంతో ఎందుకైనా మంచిదని ఆరా తీశాడు. దాడి జరిగిందని, అప్పటికే భద్రతా బలగాలు రంగంలోకి దిగాయని సమాచారం తెలిసింది. వారికి ధైర్యం చెప్పిన డ్రైవర్ వెంటనే వాహనాన్ని వెనక్కి తిప్పాడు. క్షేమంగా హెూటల్‌కు చేర్చాడు.

### లేటైతే ప్రాణాలు పోయేవి..

నాందేడ్‌కు చెందిన కృష్ణ, సాక్షిల ప్రాణాలను ఓ పదిహేను నిమిషాలు కాపాడాయి. ఉగ్రవాదులు కాల్పులు జరపడానికి 15 నిమిషాల ముందే ఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారు. తాము క్షేమంగా ఉన్నామని వివరిస్తూ వారు షేర్ చేసిన వీడియో వైరల్ అవుతోంది. ప్రస్తుతం తిరుగు ప్రయాణానికి విమాన టిక్కెట్ల కోసం ఎదురుచూస్తున్నారు. అస్సాంలోని బొంగైగావ్‌కు చెందిన బిశ్వజిత్ ఛటర్జీ కుటుంబం కూడా ఇలాగే ప్రాణాలు కాపాడుకుంది. గౌహతి మీదుగా ఏప్రిల్ 17న శ్రీనగర్‌కు చేరుకున్నవారు 19 వరకు గుల్మార్గ్‌లో ఉన్నారు. 20న పహల్గాంకు వచ్చారు. 20, 21 తేదీల్లో చాలా సరదాగా గడిపారు. 22వ తేదీన దాడి జరగడానికి రెండు గంటల ముందే బైసారన్ నుంచి వారు వెళ్లిపోయారు. వారు మరో ప్రదేశాన్ని సందర్శిస్తుండగా దాడి వార్త తెలిసింది. కాస్త ఆలస్యమైతే ఏమయ్యేదన్న ఆలోచన వస్తేనే భయమేస్తుందని వారు చెబుతున్నారు.

# బీటీ పత్తి.. పురుగుమందు ఎడాపెడా

**భారతీయ పత్తి రైతులపై 37% పెరిగిన పురుగు మందుల భారం**
**బీటీ పత్తి రాకతో పురుగు మందుల వాడకం తొలుత తగ్గినా.. తర్వాత తడిసిమోపెడు**
**అమెరికా వర్సిటీల తాజా అధ్యయనంలో వెల్లడి**



: జన్యుమార్పిడి (జీఎం) పంటలు మన దేశ సాగులోకి వచ్చిన గత ముప్పయ్యేళ్లలో ముందు ఆశించినట్టు, రసాయనిక పురుగు మందుల వాడకం తగ్గకపోగా పెరిగిందా? అంటే అవుననే చెబుతోంది ఓ తాజా అధ్యయనం. అమెరికాలోని అంతర్జాతీయ పత్తి సలహా సంఘం (ఐసీఏసీ), వాషింగ్టన్‌లోని వర్ష్యా యూనివర్సిటీ, లీ యూనివర్సిటీ పరిశోధకులు ఉమ్మడిగా ఈ అధ్యయనం చేశారు. మన దేశంలో సాగవుతున్న పత్తి విస్తీర్ణంలో 95% బీటీ పత్తి విత్తనాలనే ఇప్పుడు రైతులు వాడుతున్న సంగతి తెలిసిందే. బీటీ పత్తి మొక్క విషపూరితంగా ఉంటుంది కాబట్టి.. పురుగు ఆశించిన వెంటనే చనిపోతుందని, తద్వారా పురుగు మందులు వాడాల్సిన అవసరమే తగ్గిపోతుందని చెబుతూ వచ్చారు. అయితే, వాస్తవానికి ఆచరణలో అందుకు భిన్నంగా జరిగిందని 'జర్నల్ ఆఫ్ అగ్రేరియన్ చేంజ్'లో ఇటీవల ప్రచురితమైన అధ్యయనం తేల్చింది. భారతీయ రైతులు 1990 దశకంలో నాన్‌బీటీ పత్తి రకాలను సాగు చేసినప్పుడు వాడినప్పటికన్నా బీటీ పత్తి వచ్చిన తర్వాత ఎక్కువగా విష రసాయనాలను వాడాల్సి వస్తోందని గత ముప్పయేళ్ల గణాంకాలను విశ్లేంచిన తర్వాత పరిశోధకులు నిర్ధారణకు వచ్చారు.

### పెరిగిన ఖర్చులు

బీటీ పత్తిని 2002లో దేశంలోకి ప్రవేశపెట్టిన తొలిదశలో పురుగుమందుల వాడకం, తద్వారా సాగు ఖర్చు తగ్గింది. ప్రభుత్వ ప్రోత్సాహంతో సంప్రదాయ పత్తి వంగడాలను వదిలి రైతుల్లో 95% మంది బీటీ పత్తి వైపు మళ్లారు. అయితే, బీటీపత్తిపై పెట్టుకున్న ఆశలు కొద్ది ఏళ్లలోనే తారుమారయ్యాయి. పురుగులు బీటీ పత్తికి అలవాటుపడిపోవటంతో 2010 నాటికే పురుగుమందుల వాడకం మళ్లీ పెరిగింది. '2018 నాటికి భారతీయ పత్తి రైతులు బీటీకి ముందుకన్నా 37% ఎక్కువగా పురుగు మందులపై ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది'అని అధ్యయనం తెలిపింది. ఎక్కువ మంది బీటీ పత్తిని ఏకపంటగా విస్తారంగా సాగు చేస్తుండటంతో త్వరలోనే పురుగులు బీటీ విషానికి తట్టుకునే శక్తిని పెంచుకున్నాయి. పురుగు మందుల వాడకం ఉధృతమైంది. ఈ అధ్యయనంలో భాగస్వాములైన సంస్థల్లో వాషింగ్టన్‌లోని అంతర్జాతీయ పత్తి సలహా సంఘం (ఐసీఏసీ) ఒకటి. దీని ప్రధాన శాస్త్రవేత్తగా పనిచేస్తున్న డాక్టర్ కేశవ్ క్రాంతి తెలుగు వ్యక్తి కావటం విశేషం. ఆయన గతంలో నాగపూర్‌లోని ఐసీఏఆర్-కేంద్రీయ పత్తి పరిశోధన కేంద్రం (సీఐసీఆర్) సంచాలకుడిగా పనిచేశారు.

### రసం పీల్చే పురుగుల విజృంభణ

కాయ తొలిచే పురుగును నియంత్రించే ప్రధాన లక్ష్యంతో బీటీ పత్తి వంగడాలను ప్రవేశపెట్టారు. అయితే, ఆ తర్వాత ఈ పురుగుల ఉధృతి తగ్గినా, అప్పటి వరకు స్వల్పంగా ఉన్న రసం పీల్చే పురుగుల బెడద గతమెన్నడూ ఎరుగనంత తీవ్రమైంది. 2006 నాటికి బీటీ పత్తి సాగు చేయటం దేశవ్యాప్తమైంది. తదనంతర కాలంలో పత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఏటేటా పెరుగుతూ వచ్చింది. 2018 నాటికే భారతీయ పత్తి రైతులపై పురుగుమందుల పిచికారీ ఖర్చు భారీగా పెరిగిందని ఈ అధ్యయనం పేర్కొంది.


### అమెరికాలో ఏకు మేకైన కలుపు

అమెరికాలో రైతులు గ్లైఫొసేట్ వంటి కలుపు మందులను చల్లినా తట్టుకొని నిలిచేలా జన్యుమార్పిడి చేసిన పంటల (హెచ్‌టీ క్రాప్స్)ను విస్తారంగా సాగు చేస్తున్నారు. సోయా, మొక్కజొన్న తదితర పంటలు ఈ జాబితాలో ఉన్నాయి. అమెరికాలో హెచ్‌టీ. సోయా విస్తీర్ణం 1994 లో 92 లక్షల ఎకరాలుండగా, 2018 నాటికి 11.3 కోట్ల ఎకరాలకు పెరిగింది. ఆ మేరకు గ్లైఫొసేట్ వినియోగం పెరిగింది. గ్లైఫొసేట్ పనితీరు సంక్లిష్ట పద్ధతిలో ఉంటుంది కాబట్టి దీనికి కలుపు మొక్కలు అలవాటు పడి, చనిపోకుండా ఎదురు తిరగవని గ్లైఫొసేట్ తయారు చేసిన కంపెనీ చెబుతూ వచ్చింది. అయితే, 1998 నాటికే దజన్ల కొద్దీ కలుపు మొక్కలు గ్లైఫొసేట్ చల్లినా చనిపోని పరిస్థితి ఏర్పడింది. దక్షిణ అమెరికాలో జన్యుమార్పిడి పంటలకు ఆదరణ పెరుగుతున్న కొద్దీ రైతులు హెచ్‌టీ సోయా సాగు విస్తీర్ణాన్ని పెంచారు. కెనడాలోనూ హెచ్‌టీ మొక్కజొన్న, షుగర్ బీట్, ఆవ పంటల సాగు విస్తీర్ణం తామరతంపరగా విస్తరించింది. 'ఈ (జన్యుమార్పిడి పంటల) సాంకేతికత చెప్పినట్టు రసాయనిక పురుగుమందుల వినియోగం తొలుత తగ్గినా, తదనంతరం అంతకుముందుకన్నా పెరిగిపోయింది. ఏదో ఒకే రకం పంటనే పొలం అంతటా సాగు చేసే పారిశ్రామిక సాంద్ర వ్యవసాయ పద్ధతి వల్ల రసాయనిక పురుగుమందులతో పాటు ఎరువుల వాడకం కూడా పెరిగిపోయింది. శక్తివంతమైన రసాయనిక ఎరువులు, పురుగుమందుల కంపెనీల ఒత్తిళ్ల ప్రభావం వల్ల ఆయా దేశాల ప్రభుత్వాలు శిలాజ ఇంధనాల వాడకాన్ని పెంపొందించే జన్యుమార్పిడి పంటలను గట్టిగా ప్రోత్సహిస్తున్నాయి..'అని ఈ అధ్యయనం విశ్లేషించింది. భారత్‌లోనూ గ్లైఫొసేట్‌ను తట్టుకునే హెచ్‌టీ బీటీ పత్తి వంగడాన్ని అనేక లక్షల ఎకరాల్లో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో, గత కొన్ని సంవత్సరాలుగా అనధికారికంగా సాగు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి.

### తెలుగు రాష్ట్రాల్లోనూ పెరిగిన గ్లైఫొసేట్ వాడకం

తెలంగాణ, ఏపీలోకూడా హెర్బిసైడ్ టాలరెంట్ పత్తి విత్తనాల ఉపయోగం వల్ల గ్లైఫొసేట్ వాడకం పెరిగింది. ఆ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కలు పు మందును రెండు, మూడు సంవత్సరాలు 60 రోజుల పాటు నిషేధించాయి. తెలంగాణలో పత్తి విస్తీర్ణం పెరిగింది. గులాబీ పురుగులు మరింత ఉధృతం కావటంతో ప్రమాదకర రసాయనాల వాడకం ఎక్కువైంది. సాగు ఖర్చు పెరిగింది.

## భారత్, పాకిస్థాన్‌లు సంయమనం పాటించాలి



ఐరాస : భారత్, పాకిస్థాన్‌లు సంయమనం పాటించాలని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కోరినట్లు ఆయన ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులను గుటెరస్ నిశితంగా పరిశీలిస్తున్నారని అన్నారు. పహల్గాం ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. జమ్మూకాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సెక్రటరీ జనరల్ ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ గురువారం మీడియా సమావేశంలో పేర్కొన్నారు. పౌరులపై దాడులు ఆమోదయోగ్యం కాదని అన్నారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాలతో గుటెరస్ చర్చించారా అన్న ప్రశ్నకు దుజారిక్ సమాధానమిచ్చారు. భారత్, పాకిస్థాన్‌లతో ప్రత్యక్షంగా మాట్లాడలేదని, కానీ పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నారని చెప్పగలనని అన్నారు. భారత్, పాక్ ప్రభుత్వాలు సంయమనం పాటించాలని, ఇరుదేశాల మధ్య పరిస్థితి మెరుగయ్యేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని గుటెరస్ కోరారని అన్నారు. సమస్యలను అర్థవంతమైన, పరస్పర చర్యలద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తాము కోరుకుంటున్నామని అన్నారు.

## సావార్కర్‌పై రాహుల్ వ్యాఖ్యలు.. సుప్రీంకోర్టు సీరియస్



న్యూఢిల్లీ : వినాయక్ దామోదర్ సావార్కర్‌పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. ఆయన చేసిన వ్యాఖ్యలను కోర్టు తప్పుపట్టింది. సావార్కర్ బ్రిటీషర్ల దగ్గర పెన్షన్ తీసుకున్నట్లు రాహుల్ ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుడైన సావర్కార్‌పై రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నట్లు కోర్టు పేర్కొన్నది. ఈ కేసులో జస్టిస్ దీపాంకర్ దత్తా, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈరోజు ఆదేశాలు జారీ చేసింది. మరోసారి రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలే చేస్తే.. ఆయనపై సుమోటో కేసు నమోదు చేసి చర్యలు తీసుకోనున్నట్లు కోర్టు పేర్కొంది. అయితే గతంలో మెజిస్ట్రేట్ కోర్టు ఈ కేసులో సమన్లు జారీ చేసింది. ఆ సమన్లపై సుప్రీం స్టే ఇచ్చింది. సమన్లపై స్టే ఇస్తూ కోర్టు కొన్ని కీలక అభిప్రాయాలు వ్యక్తం చేసింది. రాహుల్ గాంధీ నానమ్మ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ.. సావార్కర్‌ను పొగుడుతూ లేఖ రాసినట్లు కోర్టు గుర్తు చేసింది. యువర్ ఫెయిత్‌ఫుల్ సర్వెంట్ అన్న పదాన్ని మహాత్మా గాంధీ వాడారని, ఫ్రీడం ఫైటర్‌ను నానమ్మ మెచ్చుకున్న సంగతి ఆయనకు తెలుసా అని కోర్టు ప్రశ్న వేసింది. ఫ్రీడం ఫైటర్ల గురించి బాధ్యతారహితమైన వ్యాఖ్యలు చేయరాదు అని సుప్రీం రాహుల్‌కి వార్నింగ్ ఇచ్చింది. చరిత్ర తెలియకుండా, ఖగోళ పరిస్థితులు తెలియకుండా.. ఫ్రీడం ఫైటర్లపై వ్యాఖ్యలు చేయడం సరికాదు అని కోర్టు పేర్కొన్నది. రాహుల్ గాంధీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదించారు.

## సిఎం రేవంత్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వాయిదా



తెలంగాణ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ ప్రసంగాలకు పరువు నష్టం ఉండదని అందులో పేర్కొన్నారు. ఈ మేరకు పలు సుప్రీం కోర్టు తీర్పులను రేవంత్ రెడ్డి పిటిషన్‌లో ప్రస్తావించారు. దీనిపై వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను జూన్ 12 వ తేదీకి వాయిదా వేసింది. గతేడాది కొత్తగూడెం సభలో జరిగిన బహిరంగ సభలో నిరాధార ఆరోపణలు చేశారని రేవంత్ రెడ్డిపై బిజెపి క్రిమినల్ పిటిషన్ దాఖలు చేసింది. బిజెపి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ఆయన ఆరోపించారని అందులో పేర్కొంది. దీంతో బిజెపి పరువుకు నష్టం కలిగిందని పిటిషనర్ కాసం.వెంకటేశ్వర్లు తెలిపారు. ఇప్పటికే దీనిపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ చేపట్టింది. రేవంత్ రెడ్డి ప్రసంగించిన ఆడియో, వీడియో సాక్ష్యాలను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. కాసం.వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని ప్రజాప్రతినిధుల కోర్టు నమోదు చేసింది. ఈక్రమంలో ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణకు వ్యక్తిగత హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి మినహాయింపు ఇస్తున్నట్లు హైకోర్టు తెలిపింది. అయితే, ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న కేసుపై మాత్రం స్టే కు నిరాకరించింది.

## కుప్పకూలిన పోలీస్ విమానం.. ఐదుగురు మృతి



బ్యాంకాక్ : థాయ్‌లాండ్‌లోని ప్రముఖ బీచ్ నగరంలో పోలీసుల విమానం కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఐదుగురు మరణించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు. పారాచ్యూట్ శిక్షణనిచ్చేందుకు విమానం టెస్ట్ ఫ్లైట్ నిర్వహిస్తుండగా ఉదయం 8.00 గంటల సమయంలో కూలిపోయిందని రాయల్ థాయ్ పోలీస్ ప్రతినిధి అర్చాయన్ క్రైథాంగ్ వెల్లడించారు. హువాహిన్ విమానాశ్రయ సమీపంలో విమానం కూలిపోయినట్లు తెలిపారు. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు ఉన్నారని, ఘటనా స్థలంలో ఐదుగురు మరణించారని థాయ్ పోలీస్ ప్రతినిధి అర్చాయన్ ప్రకటించారు . మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. ప్రమాదానికి గల కారణం తెలియరాలేదని అన్నారు. విమానం బ్లాక్ బాక్స్ సమాచారం సహా మిగిలిన ఆధారాలు సేకరిస్తున్నారని ఆయన తెలిపారు. వికింగ్ డిహెచ్‌సి -6 ట్విన్ ఒటర్ విమానం సముద్రంలో కూలిపోయిన దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. సముద్రం ఒడ్డు నుండి సుమారు 100 మీ దూరంలో విమానం కూలిపోగా, రెండు ముక్కలుగా విరిగిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి.

# ఐక్యత వర్తమాన అవసరం



ప్రపంచమంతా ఒక రకమైన అనిశ్చితిలో రోజులు వెళ్లదీస్తున్న వర్తమానంలో మరో మారణకాండకు పథకం పన్ని, అమలుచేసి కశ్మీర్ సమస్యను మళ్లీ తెరపైకి తేవాలనుకున్న పాకిస్తాన్‌కు మన దేశం నుంచి గట్టి హెచ్చరికే వెళ్లింది. సింధూ నదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపేయటంతో సహా తీసుకున్న చర్యలు సహజంగానే పాకిస్తాన్‌ను ఇరకాటంలో పడేశాయి. అటారీ సరిహద్దు మూత, దౌత్యసంబంధాలకు పరిమితుల విధింపు, పాకిస్తాన్ పౌరులకు భారత్‌లో ప్రవేశం నిషేధం వంటి నిర్ణయాలు దీనికి అదనం. నిజానికి సింధూ నదీజలాల ఒప్పందం నిలిపివేతను పాకిస్తాన్ ఊహించలేదు. ఎందుకంటే ఇరు దేశాల మధ్యా యుద్ధం వచ్చిన సందర్భాల్లో... ముంబైపై ఉగ్రదాడి జరిగినప్పుడు లేదా పుల్వామాలో మన జవాన్లను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్నప్పుడు కూడా మన దేశం ఆ ఒప్పందం నిలిపివేత గురించి మాట్లాడలేదు. సింధూ నదీజలాలపై పాకిస్తాన్ సాగురంగం 80 శాతం వరకూ ఆధారపడి వుంటుంది. పైగా ప్రపంచంలో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కొనే దేశాల్లో పాకిస్తాన్ ఒకటి. సింధు, జీలమ్, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ నదులకు సంబంధించిన సమస్త సమాచారమూ కూడా ఈ ఒప్పందంలో ఇమిడివున్న వేళ మన దేశ నిర్ణయం పాకిస్తాన్‌కు శరాఘాతమే అవుతుంది. భారత్ చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ సైతం చర్యలు తీసుకున్నా అది పరువు కాపాడుకోవటానికి చేసే ప్రయత్నం మాత్రమే. ఎలా చూసినా పాకిస్తాన్ ఒక రకంగా ఒంటరి బతుకు బతుకుతోంది. అమెరికాకు అఫ్గాన్ పెను సమస్యగా కనబడినంత కాలమూ అది పాకిస్తాన్ సాయం తీసుకోక తప్పేది కాదు. అందుకోసం పాక్ తరఫున మాట్లాడటం, అది ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదన్న ఆరోపణలొస్తున్నా అమాయ కత్వం నటించటం అప్పట్లో అమెరికాకు అలవాటు. ఉగ్రవాదులకు అండదండలందిస్తున్నట్టు ఆధారాలున్నా ఏనాడూ పాక్‌కు ఆర్థిక సాయం ఆగకుండా చూసిన ఘనత అమెరికాది. 2021లో అఫ్గాన్ నుంచి బతుకుజీవుడా అనుకుంటూ నిష్క్రమించాక అమెరికాకు పాకిస్తాన్‌పై మునుపటి ప్రేమ, వాత్సల్యాలు తగ్గుముఖం పట్టాయి. పర్యవసానంగా అప్పు దొరక్క పాక్ ఇబ్బంది పడుతోంది. గల్ఫ్ దేశాలు కూడా గతంలో మాదిరి కాసుల వర్షం కురిపించటం లేదు. చైనా సరేసరి. అదెంతో ఆర్భాటంగా తీసుకొచ్చిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బీఆర్‌ఐ) పాకిస్తాన్‌లో నత్తనడ కన సాగటం, నిర్మాణ పనులకు ఎదురవుతున్న ఆటంకాలు చైనాకు ఆగ్రహం కలిగిస్తున్నాయి. గత కొన్నే ళ్లుగా కశ్మీర్ విషయంలో పాక్‌ను సమర్థించటం మొదలెట్టిన తుర్కియే హఠాత్తుగా గత ఏడాది స్వరం మార్చింది. గల్ఫ్ దేశాలు సైతం పాకిస్తాన్ తీరు మారనంత కాలమూ తాము మద్దతు నీయటం కష్టమేనని భావిస్తున్నాయి. ఆర్థికంగా, రాజకీయంగా ఇలా ఏకాకిగా మారుతున్న సమ యంలో పహల్గామ్‌లో బరితెగించి ఉన్మాదులను ప్రోత్సహించటం వల్ల మరింతగా నష్టపోతానని పాకిస్తాన్ గ్రహించలేకపోయింది. అంతర్జాతీయంగా ఏర్పడిన ఉద్రిక్తతలు చివరకు యుద్ధానికి దారి తీయొచ్చని చాలామంది జోస్యం చెబుతుండగా నిజంగా ఆ పరిస్థితే వస్తే భౌగోళికంగా తమ అవసరాల కోసమైనా అమెరికా, చైనాలు తన కోసం అర్రులు చాస్తాయన్న అభిప్రాయం పాకిస్తాన్‌కు ఏదోమూల వున్నట్టు కనబడుతోంది. అందుకే పహల్గామ్ దుస్సాహసానికి పూనుకుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పహల్గామ్‌కు ప్రతీకారం ఉండి తీరుతుందని ప్రకటిస్తున్నారు. 2016లో ఉరిలో ఉగ్రవాదుల మారణకాండ తర్వాత, 2019లో పుల్వామాలో జవాన్లపై ఉగ్రదాడి అనంతరం మన దళాలు పాకిస్తాన్‌లోని ఉగ్రశిబిరాలపై సర్జికల్ దాడులను నిర్వహించాయి. అందు వల్ల వచ్చిన లాభనష్టాలేమిటన్న మాట అలావుంచి ఉగ్రదాడులు తగ్గివుండొచ్చుగానీ ఆగింది లేదు. పౌరుల్లో ఆత్మస్థైర్యం నింపటానికి ప్రతి చర్యలు అవసరమే. అవి కొనసాగవలసిందే. కానీ అక్కడితో అంతా అయిందనుకోవటంలోనే వుంది సమస్యంతా! ఒకప్పుడు కశ్మీర్‌లో అధికార గణాంకాల ప్రకారం 7,000 మంది ఉగ్రవాదులుండేవారు. కానీ వారి సంఖ్య ప్రస్తుతం 76 మాత్రమేనని గత నెలలో విడుదలైన గణాంకాలు చెబుతున్నాయి. అందులో 59 మంది బయటివారు కాగా, కేవలం 17 మంది మాత్రమే స్థానికులు. ఉగ్రదాడుల్లో మృతుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. కశ్మీర్‌ను గత 35 యేళ్లుగా ఉగ్రవాద భూతం పట్టిపీడిస్తోంది. తొలినాళ్లలో ఏడాదికి ఇంచుమించు వేయిమంది బలయ్యేవారు. 2001 సంవత్సరంలో ఉగ్రవాదులు ఏకంగా 4,011 మందిని పొట్టన బెట్టుకున్నారు. కానీ నిరుడు ఆ సంఖ్య 127. కొందరు ప్రతీకారేచ్ఛను ప్రదర్శిస్తున్నారు. కానీ ప్రభుత్వం ఒక చర్య తీసుకునే ముందు ఎన్నో బేరీజు వేసుకోవాల్సి వుంటుంది. అది యుద్ధంగా మారిన పక్షంలో... మనవైపు గట్టిగా నిలబడే వారెవరు, వ్యూహాత్మకంగా ఎదురయ్యే సమస్యలేమిటి, దళాల సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యాల్లో మన స్థానం ఏమిటి అనేవి చూసుకోవాలి. ఇదే అదనుగా కొన్ని రాష్ట్రాల్లో కశ్మీరీ విద్యార్థులపై దాడులు, బెదిరింపులు మొదలయ్యాయి. మొన్నటికి మొన్న పహల్గామ్‌లో కశ్మీరీ పౌరులు ప్రాణాలకు తెగించి అనేకమందిని కాపాడిన వైనం ఇలాంటి వారికి తెలిసి వుండక పోవచ్చు. ఉగ్రవాద బెడద తగ్గటంలో స్థానికులు అందిస్తున్న సహకారమేమిటో వారికి అర్థంకాకపోయి వుండొచ్చు. మన పౌరుల్ని మనమే మతం పేరుతోనో, ప్రాంతం పేరుతోనో దూరం చేసుకుంటే ఉగ్రవాదుల అభిమతం నెరవేర్చినట్టే అవుతుంది. నిజానికి వారు కోరుకునేది ఈ విద్వేషాన్నే! ఒకపక్క ఉగ్రవాదం అంతానికి దేశమంతా ఒక్కటై నిలబడాలని ప్రధాని పిలుపునిస్తుంటే తద్భిన్నంగా ప్రవర్తించటం విజ్ఞత అనిపించుకోదు.

# ట్రంప్‌కు నేల కనిపిస్తోంది!



ప్రపంచ దేశాల మీద ఎగిరెగిరి పడిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు నేల కనిపిస్తోంది.తాను నిర్మించుకున్న ఊహాలోకపు దివి నుంచి భువికి దిగి వస్తున్నాడు. కింద పడ్డా గెలుపునాదే అన్నట్టుగా ఇంకా పిచ్చి మాటలు మాట్లాడుతూనే ఉన్నాడు. చైనా వస్తువుల మీద ప్రకటించిన 145శాతం పన్ను ఎక్కువే అని, సున్నా స్థాయికి కాకున్నప్పటికీ గణనీయంగా తగ్గిస్తామని మంగళవారం నాడు ప్రకటించగానే అమెరికా స్టాక్ మార్కెట్లు లాభాలబాట పట్టాయి. ఒక్కరోజు గడిచిందో లేదో మాతో ఒప్పందానికి రాని కంపెనీలు లేదా దేశాల మీద రెండు మూడు వారాల్లో పన్నులు విధిస్తామని బుధవారం నాడు మరో ప్రకటన చేశాడు. నోరేం మాట్లాడుతోందో ఏ చెవికి ఏమి వినిపిస్తోందో, చేతులేం చేస్తున్నాయో తెలియని స్థితిలో ఉన్నాడు. ఏం మాట్లాడినా, ఏ బెదిరింపులకు పాల్పడినా చైనా మాత్రం తాపీగా కుక్క కాటుకు చెప్పుదెబ్బ మాదిరి తాను చేయాల్సింది చేస్తూ చుక్కలు చూపిస్తోంది. మిగతా దేశాలు చైనా మాదిరి ప్రతిఘటిస్తే ఏమౌతుంది, రాజీ పడితే లాభపడతామా, ట్రంప్‌ను, అమెరికాను అసలు నమ్మవచ్చా, మూడు నెలల గడువు ఇచ్చాడుగా చూద్దాం అన్నట్టుగా మల్లగుల్లాలు పడుతూ కాళ్లు తొక్కుకుంటున్నాయంటే అతిశయోక్తి కాదు. తొంభై నుంచి వంద దేశాలు తమతో చర్చలకు సంప్రదింపులు జరుపుతున్నా యంటూ ట్రంప్ యంత్రాంగం మీడియాకు చెబుతోంది. బోయింగ్ కంపెనీ నుంచి చైనాకు వచ్చిన ఒక విమానాన్ని తిప్పి పంపిన చైనా మరో రెండు రాగా అవి దిగక ముందే వెనక్కు వెళ్లిపోవటం మంచిదంటే గాల్లోంచే వెనుదిరిగాయి.బోయింగ్ కంపెనీ అధిపతి ప్రతి రోజూ ట్రంప్‌తో భేటీ అవుతున్నాడంటే దాని ఒత్తిడి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఏడాది ఆఖరుకు 50 విమానాలు కావాలని చైనా ఆర్డరు పెట్టింది, వాటిలో 41 దాదాపు సిద్ధంగా ఉన్నాయి.అమెరికా విధించిన 145శాతం పన్నుల కారణంగా తాము వాటిని తీసుకోలేమని చైనా చెప్పటంతో ఇతర దేశాలకు అమ్మేందుకు చూస్తున్నారు. అవి అమ్ముడు పోకపోతే ఏం చేయాలో చెప్పండని సంస్థ అధిపతి కెలీ ఆర్టబెర్గ్ నిరంతరం ట్రంప్‌ను సతాయిస్తు న్నాడు. ఎలన్ మస్క్ పరిస్థితి కూడా అలాగే ఉంది. పార్లమెంటు అనుమతి తీసుకోకుండా పన్నులను ఎలా విధిస్తారంటూ పన్నెండు రాష్ట్రాలు ట్రంప్ సర్కార్ మీద న్యాయ స్థానాలను ఆశ్రయించాయి. ఈ పిచ్చి పనులు, పన్నులను కొనసాగిస్తే గత సంవత్సరం 2.5శాతంగా ఉన్న వృద్ధి రేటు ఈ ఏడాది 0.1కి పడిపోతుందని పీటర్సన్ సంస్థ స్పష్టం చేసింది. ఈ పన్నుల కారణంగా ప్రపంచ వృద్ధి రేటును 3.3 నుంచి 2.5శాతానికి ఐఎంఎఫ్ సవరించింది. ఇలా ఇంటా బయటా వస్తున్న ఒత్తిడి, చైనా నుంచి ఎలాంటి స్పందన లేకపోవటంతో ట్రంప్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. ఆ కారణంగా తొలిచర్యగా మూడు నెలల వాయిదా, తర్వాత చైనా మీద గణనీయంగా పన్నులు తగ్గిస్తానని ప్రకటన చేయాల్సి వచ్చింది. ట్రంప్ మంగళవారం నాటి ప్రకటనతో మార్కెట్లు కాస్త కోలుకున్నప్పటికీ ఫిబ్రవరి మధ్య నుంచి ఇప్పటివరకు కోల్పోయిన సంపద విలువ ఏడులక్షల కోట్ల డాలర్లుగా ఉన్నట్లు చెబుతున్నారు.పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ఏం మాట్లాడినప్పటికీ చైనాతో వాణిజ్యపోరు సాగించలేమని, పూర్తిగా రద్దు కావు గానీ పన్నులు గణనీయంగా త్వరలో తగ్గుతాయని సాక్షాత్తూ అమెరికా విత్తమంత్రి స్కాట్ బెసెంట్ జెపి మోర్గాన్ ఛేజ్ సంస్థ ఏర్పాటు చేసిన ప్రయివేటు సమావేశంలో చెప్పినట్లు సిఎన్‌ఎన్ టీవీ వెల్లడించింది.దానికనుగుణంగానే ట్రంప్ ప్రకటన ఉంది. చైనాతో పూర్తిగా తెగతెంపులు చేసుకోవటం జరగదు గానీ సమతూకం ఉండేందుకు చూస్తున్నామని, సాధారణ వాణిజ్య కార్యకలాపాల పునరుద్ధరణకు రెండు మూడేండ్లు పట్టవచ్చని కూడా బెసెంట్ పెట్టుబడిదారులతో చెప్పాడు.అమెరికా మాట్లాడాలనుకుంటే మా ద్వారాలు పూర్తిగా తెరిచే ఉన్నాయని, నిజంగా పరిష్కారం కనుగొనాలంటే పరస్పర గౌరవంతో చర్చలు తప్ప బెదిరింపులు, బ్లాక్ మెయిల్ చేస్తే కుదరదని, యుద్ధమంటూ చేయాల్సి వస్తే తాము సిద్ధమే అని బుధవారం నాడు చైనా స్పందించింది. చైనా మాదిరి మిగతా దేశాలు కూడా గట్టిగా ప్రతిఘటనకు సిద్ధమై ఉంటే ఈ పాటికి ట్రంప్ పూర్తిగా దిగొచ్చి ఉండేవాడు. చైనా స్థానంలో తాము దూరాలని చూసే వారు, దాన్ని వ్యతిరేకిస్తామంటూ అమెరికా నుంచి మరిన్ని రాయితీలు పొందాలని చూస్తున్న వారూ ఇలా రకరకాలుగా ప్రపంచ దేశాలు వ్యవహరిస్తున్న కారణంగా ట్రంప్ బెట్టు చేస్తున్నాడు. ఇలాంటి వారికి పులుసు నీళ్లు తీయగల చైనా అంటే ఏమిటో ఈ సారి తెలిసి వస్తుందని భావిస్తున్నారు. అదే జరిగితే ప్రపంచంలో అమెరికా పెత్తనానికి మరింత గండిపడుతుంది, ప్రపంచ రాజకీయాలే మరోబాట పట్టినా ఆశ్చర్యం లేదు.

# కశ్మీర్‌ను కాపాడేదెవరు?




జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి యావత్ భారతావనిని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. తెల్లటి మంచు కొండల్ని ఎర్రటిరక్త ప్రవాహంలో ముంచింది. పచ్చని పర్వతాల మధ్య విహరిస్తున్న పర్యాటకులపై విచక్షణ రహితంగా జరిపిన కాల్పుల్లో ఇరవై ఎనిమిది మంది తమ విలువైన ప్రాణాల్ని కోల్పోయారు. అయితే ఈదాడి తామే చేశామని జంకుబొంకు లేకుండా లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ అనుబంధ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్‌ఎఫ్)' ప్రకటించడం అక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. 'కశ్మీర్‌లో ఇక తీవ్రవాదం అనేదే ఉండదు. ఇకనుంచి ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తారు. ఇతర ప్రాంతాల వారు పెట్టుబడుల్ని పెట్టి వ్యాపారాలు చేస్తారు. స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు బాగా మెరుగు పడతాయి' అని ఆర్టికల్ 370 రద్దు తర్వాత ప్రధాని మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ప్రగల్భాలు పలికారు. మరి ఇప్పుడేమైంది? అదంతా ఉత్తదేనని తేలిపోయింది.పెద్ద పెట్టుబడులేం రాలేదు, ఉపాధి దొరకలేదు. కానీ ఉగ్రవాదం మాత్రం పెరిగింది. పైగా పుల్వామా లాంటి దాడితో పాకిస్తాన్‌తో మనదేశానికి ప్రమాదం ముంచుకొస్తుందనే పేరుతో రెండోసారి అధికారంలోకి మోడీ అధికారంలోకి వచ్చారు. అంతేకాదు, పెద్దనోట్ల రద్దు సమయంలో నల్లధనాన్ని వెలికితీస్తామని, ఉగ్రవాదులకు నిధులం దకుండా చేస్తానని, నకిలీ కరెన్సీ సమస్యను తుదముట్టిస్తామని, అవినీతిని నిర్మూలి స్తామని హామీలిచ్చారు.ఇందులో ఏ ఒక్క సమస్యకు పరిష్కారం చూపలేదు. అవినీతి ప్రక్షాళనకు తీసుకున్న చర్యలేమీ లేవు. ఇక ఉగ్రవాదుల్ని పెంచిపోషిస్తున్నది నకిలీ కరెన్సీ అని, దాన్ని అడ్డుకోవడానికే పెద్దనోట్ల రద్దు అని చెప్పిన మోడీ దాన్ని అరికట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారు. 'గుజరాత్ మోడల్'గా చెప్పబడే రాష్ట్రంలోనే నకిలీ కరెన్సీ కేసులు ఎక్కువగా నమోదవడం, అక్కడి నుంచే వివిధ రాష్ట్రాలకు నకిలీనోట్లు చేరడం అనేక అనుమానాలకు తావిస్తోంది. దేశంలో నకిలీ నోట్ల చెలామణి అవుతుందని, రూ.500 నోట్లు ముద్రిస్తున్నారని, జాగ్రత్తగా ఉండాలని ఇటీవల కేంద్ర హెూంశాఖనే హెచ్చరిక జారిచేసిన నేపథ్యంలో పెద్దనోట్లరద్దు దేనికి ఉప దేశించిందో,ఎవరి ప్రయోజనాల్ని నెరవేర్చిందో వేరే చెప్పనక్కర్లేదు! ఇది మోడీ దుర్మార్గపు, అనాలోచిత చర్యకు పరాకాష్ట తప్ప వేరేకాదు! జమ్మూకాశ్మీర్ మొదటినుంచి ప్రత్యేక రాజ్యాంగం, కొన్ని స్వయం ప్రతిపత్తి హక్కుల్ని కలిగి ఉన్నది. దానికి ఉద్దేశించబడిందే ఆర్టికల్ 370.ఎప్పటినుంచో దీన్ని రద్దు చేయాలనే ఆలోచనతో ఉన్న మోడీ సర్కార్ ఉగ్రవాదం నుంచి రక్షణ పేరుతో కశ్మీర్‌లో రాజకీయాలు చేపట్టింది.ముఫ్తీ ప్రభుత్వానికి మద్దతు ఉప సంహరించుకుని ఆరునెల్లపాటు రాష్ట్రపతి పాలన విధించింది. రాజ్యాంగ పరిమితులున్నా పార్ల మెంటులో సవరణలు చేపట్టి 2019లో దీన్ని ఏకపక్షంగా రద్దుచేసింది.జమ్మూకాశ్మీర్, లడఖ్‌లుగా కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించింది. మాజీ ముఖ్య మంత్రులు, ప్రతిపక్ష, వామపక్ష నేతల్ని సహా అందరినీ గృహనిర్బంధం చేసింది. మరి ఇంతచేసి ఉగ్రవాదాన్ని నిరోధించగలిగిందా అంటే అదీ లేదు. ఈ ఆరేండ్ల కాలంలో అనేక ఉగ్రదాడుల్ని కాశ్మీర్ చవిచూసింది. జైష్-ఎ-మహమ్మద్ జరిపిన దాడిలో ఇరవైఐదు మంది భారత సైనికులు చనిపోయారు. అమర్‌నాథ్‌కు వెళ్తున్న బస్సుపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో పదిమంది యాత్రికులు మృతిచెందారు. చిట్టిసింగ్‌పూర్‌లో ఉగ్రవాదుల చేతిలో ముప్పై ఐదు మంది సిక్కులు బలయ్యారు. ఇలా చెప్పుకుంటూపోతే అనేకం.కానీ ఇవేమీ మోడీ సర్కార్‌కు పట్టవు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో ఏరిపారేస్తామనే మోడీ,షాలు వీటికి సమాధానం చెప్పగలరా? కాశ్మీర్ ఆర్థిక వ్యవస్థను సగం నిలబెట్టేది వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే పర్యాటక ఆదాయమే. సరైన భద్రతా చర్యలు కేంద్రం తీసుకోకపోవడం వల్ల ఇప్పుడు పర్యాటక రంగం దెబ్బతిన్నది. దీనిపై ఆధారపడి జీవించే కాశ్మీరీల పరిస్థితేంటి? సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి అబ్బాస్ జమ్మూకాశ్మీర్‌లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం లేనేలేవని, అక్కడంతా మౌనమే రాజ్యమేలుతోందని ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మాటమాట్లాడితే కాశ్మీర్‌లో శాంతిని నెలకొల్పామని మోడీ,షాలు చెబుతున్నారు. ప్రజలెన్నుకున్న ప్రభుత్వానికే అధికారం లేనప్పుడు ప్రజాసమస్యలు ఎవరు తీరుస్తారు? కేంద్ర కనుసన్నల్లో ఉన్న లెఫ్టినెంట్ జనరల్‌నే పాలనను నడిపిస్తూ, బదిలీలు చేస్తే ఎలా? పేరుకు మాత్రం ఎన్నికలు జరిపి, అధికార మంతా కేంద్రం చేతిలో ఉంచుకోవడం సబ బేనా? ఉగ్రదాడి నేపథ్యంలో మోడీ, అమిత్ షాలు సమీక్షలు జరుపుతూ వారిని వదిలిపెట్టబోమని, ప్రతికారం తీర్చుకుంటామని శపథాలు చేస్తున్నారు. బాధిత కుటుంబాలకు పరిహారాలు ప్రకటిస్తున్నారు. ఇప్పుడు కావాల్సింది ప్రతీకారాలు, పరిహారాలు కాదు. జమ్మూకాశ్మీర్ భవిష్యత్తు, రాష్ట్ర రక్షణకు ఏం చర్యలు తీసుకుంటున్నారన్నదే కీలకం.దానిపై కేంద్రం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలి.